సూర్య దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 1 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 21




### పోలీస్ క్రీడల్లో రాణించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏసీపీలు



5 లో

# నిర్మలమ్మ... దయ చూపేనా?



## బడ్జెట్ పై బండెడు ఆశలు!

## కేంద్రం కరుణించేనా....

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జనవరి 31: కేంద్ర బడ్జెట్ పై ఉమ్మడి జిల్లా వాసులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో శనివారం వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. ఈ సారైనా ఉమ్మడి జిల్లా కు సంబంధించిన ప్రాజెక్ట్ ల పై దృష్టి సారిస్తారన్న ఆశలో ఉమ్మడి జిల్లా వాసులు ఆశలు పెట్టుకున్నారు. శనివారం ప్రవేశ పెట్టే రైల్వే బడ్జెట్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా కు కేటాయింపు కోసం ప్రజలు వేచి చూస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా

మిగతా 2లో..



2 లో

## సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించాలి

డ్రగ్స్ రహిత జిల్లాగా ములుగును తీర్చిదిద్దాలి

మావోయిస్టు కార్యకలాపాలపై నిఘా పెట్టాలి

ప్రజా సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టాలి

హోంగార్డ్సు ఆర్గనైజేషన్ అడిషినల్ డీజీపీ స్వాతి లాక్రా

## కేయూ రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ రామచంద్రం



2 లో




# నిర్మలమ్మ...దయ చూపేనా?

మొదటి పేజీ తరువాయి..

అన్ని రంగాల్లో దూసుకుపోతుంది. అయితే కాజీపేట, వరంగల్ మీదుగా కొత్త రైళ్లు, కొత్త రైల్వే మార్గాల మీద గంపెడాశలు ఉండేవి . ప్రస్తుతం రైల్వే బడ్జెట్ లో కేటాయింపులు పింక్ బుక్ వచ్చేంత వరకు తెలియవు. గత బడ్జెట్ లో కొత్త లైన్ల కు ప్రతిపాదనలు చేశారు. వీటికి ఈ బడ్జెట్ లో నిధులు కేటాయిస్తే పనులు ప్రారంభమవుతాయనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఈ సారి ఉమ్మడి జిల్లా లోని పలు కీలక ప్రాజెక్ట్ లకు నిధులు వస్తాయని ప్రజలు ఆశతో ఎదురు చూస్తున్నారు.

## వరాలు కురిపించేనా...

నేడు ప్రవేశ పెట్టే రైల్వే బడ్జెట్లో ఉమ్మడి వరంగల్ పై వరాలు కురిపించాలని ప్రజలు కోరుకుంటున్నారు. కాజీపేట రైల్వే స్టేషన్ నుండి ప్రతి రోజు వెళ్లే ప్రయాణికుల సంఖ్య సగటున సుమారు 15వేలు ప్రతిపాదిత లైన్లు పూర్తయితే ఈ సంఖ్య దాదాపు రెట్టింపు అవుతుంది.ఈ నేపథ్యంలో కాజిపేట నుంచి వివిధ ప్రాంతాలకు ప్రజలు కొత్త రైళ్ల ను కోరుకుంటున్నారు. కాజీపేట డివిజన్ ఏర్పాటు, కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు, కాజీపేట టౌన్ రైల్వే స్టేషన్, ఆసుప్రతి అభివృద్ధి, కాజీపేట నుండి తిరుపతికి, షిర్డికి కొత్త రైళ్ల కోసం ఎదురు చూస్తున్నారు. వరంగల్ నుంచి విజయవాడను నల్గొండ సూర్యాపేట మీదగా గద్వాలకు అను సంధానం చేయడానికి మరో లైను ప్రతిపాదన వచ్చింది. ఇది మిర్యాల గూడ, కోదాడ తదితర ప్రాంతాలకు కలపడం వ ల్ల హైదరాబాదు నుంచి మరల కాజీపేట వైపునకు మరో రైలు మార్గం అనుసంధానమయ్యే అవకా శం ఉంది. దీంతో సిమెంట్ , బొగ్గు, రైసు మిల్లులు, గనులను కలుపుకొని వెళ్లేందుకు మార్గం సుగమం అవుతుంది. అదేవిధంగా డోర్నకల్ నుంచి గద్వాలకు మార్గం అన్వేషిస్తూనే మరో మార్గం లో మిర్యాల గూడా మీదుగా కోదాడకు మరో కనెక్టివిటిని ప్రతిపాదిస్తుంది. 2012 లోనే కేంద్ర బడ్జెట్లో ప్రతిపాదించారు . సర్వే సగంలోనే ఆగిపోయింది. ఈ మార్గం ధాన్యం, సిమెంట్ , రవాణాకు ఉపయోగపడుతుంది. అదేవిధంగా జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ నుంచి సూర్యాపేట మార్గాన్ని ప్రతిపాదించింది. అప్పట్లో కొంత సర్వే చేశారు. సాంకేతిక కారణాలు చూపుతూ ఈ ప్రతిపాదన ముందుకు సాగలేదు. ఈ సారి లైన్ పై ఆశలు కలుగుతున్నాయి. మణుగూరు , రామగుండం రైల్వే లైనుకు గత బడ్జెట్ లో సర్వే కోసం నిధులు కేటాయించారు. అటవీ మార్గం ద్వారా సర్వే దాదాపుగా పూర్తయింది. ఈసారి భూసేకరణ కు ఎక్కువగా నిధులు కేటాయించాల్సి ఉంది. ఈ మార్గం ఏటూరు నాగారం , తాడ్వాయి అడవులను తాకుతూ వెళ్తుండటంతో మేడారం, మల్లూరు , తాడ్వాయి అడువులు పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చెందుతాయి. డోర్నకల్ కు అతి చేరువలో ఉన్న ఖమ్మం జిల్లా కు మరో మార్గం ప్రతిపాదన చేశారు. ఎర్రుపాలెం అమరావతి నంబూరు లైను 2018 లో మంజూరైంది. దీనికి ఖమ్మం జిల్లాలో కృష్ణా, గుంటూరు జిల్లాలో పల్నాడులో 450 హెక్టార్ల భూమిని సేకరించాల్సి ఉంది. అదేవిధంగా కొత్తగా హనుమకొండ జిల్లా హసన్ పర్తి రోడ్ రైల్వే స్టేషన్ నుంచి కరీంనగర్ కు రైల్వే మార్గం ప్రతిపాందించారు. ఈ సారి సర్వేకు నిధులు కేటాయిస్తే పనులు ప్రారంభించడానికి అవకాశం ఉంది. అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నుంచి మిర్యాల గూడ కు కొత్త రైల్వే లైను మంజూరైంది. నిధులు కేటాయించాల్సి ఉంది. బల్లార్ష, కాజిపేట మధ్య మూడో లైను దాదాపు పూర్తయింది. హసన్ పర్తి రోడ్ నుంచి కాజిపేట టౌన్, రైల్వే స్టేషన్ మీదుగా వరంగల్ వరకు నాలుగు లైన్ల నిర్మాణం చేశారు. ఈ మార్గంలో కాజిపేట టౌన్ స్టేషన్ ను అభివృద్ధి చేయాలి.

# బడా పన్ను బకాయిదారులపై దృష్టి సారించండి



### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆర్ఐలు వార్డు ఆఫీసర్లు బిల్ కలెక్టర్ల తో పన్ను వసూళ్ల పురోగతిపై కమిషనర్ సమీక్ష

వరంగల్ టౌన్, జనవరి 31, మేజర్ న్యూస్ సూర్య: బడా పన్ను బకాయి దారులపై దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఆర్ఐలు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్ల తో పన్ను వసూళ్ల పురోగతిపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటివరకు నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా పన్ను వసూళ్లు జరగలేదని, ఆర్థిక సంవత్సరం ముగియడానికి కేవలం రెండు నెలల సమయం మాత్రమే ఉందని తెలిపారు. అలసత్వాన్ని విడి ప్రణాళిక బద్ధంగా సమగ్ర కార్యాచరణ రూపొందించుకొని పన్ను వసూళ్లు చేయాలని అన్నారు. ప్రతి వార్డు ఆఫీసర్ వారి డివిజన్ లలో పెద్ద మొత్తంలో బకాయి ఉన్న 200 మంది జాబితా సిద్ధం చేసుకొని, డివిజన్ కు చెందిన కమర్షియల్ రెసిడెన్షియల్ లలో పన్ను వసూళ్ల చేయాల్సిన జాబితాలు సిద్ధం చేసుకొని వెంట ఉంచుకోవాలని, ప్రతి రోజూ మధ్యాహ్నం వరకు రెసిడెన్షియల్ కమర్షియల్ పన్ను వసూళ్లు పూర్తి చేసి పెద్ద మొత్తంలో బకాయి ఉన్న వారి వసూళ్లు జరిపేలా చూడాలని పేర్కొన్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాల కోసం నిర్వహించిన సర్వేలలో ఎంత చురుగ్గా పాల్గొని విజయవంతం చేశారో, అదే తరహా విధానాన్ని పన్ను వసూళ్ల లో కొనసాగించాలని అన్నారు. ప్రాపర్టీ టాక్స్ వసూళ్ల లక్ష్యం 11621.26 లక్షలు కాగా ఇప్పటివరకు 4511.32 లక్షలు అనగా 39 శాతం నల్లా పన్ను వసూళ్ల లక్ష్యం 6688.02 లక్షలు కాగా 1084.66 జరిగినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా ,డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్న రాణి, పన్నుల అధికారి రామకృష్ణ రెవెన్యూ అధికారులు షహజాది బేగం, శ్రీనివాస్, యూసుఫోద్దీన్ తదితరులు పాల్గొన్నారు





### సైబర్ క్రైమ్ నేరాలపై

# అవగాహన కల్పించాలి




ములుగు, సూర్యప్రతినిధి జనవరి 31 (మేజర్ న్యూస్): ములుగు జిల్లాలోని ప్రజలకు సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించాలని, యువత డ్రగ్స్ కి బానిసలు కాకుండా చర్యలు తీసుకోవాలని డ్రగ్స్ రహిత జిల్లాగా ములుగును మార్చాలని, గ్రామీణ యువత నిషేధిత మావోయిస్టు భావజాలానికి లోను కాకుండా ఉద్యోగ అవకాశాలు కల్పించాలి అని, మావోయిస్టు కార్యకర్తలపై అనునిత్యం నిఘ ఉంచాలని, ములుగును మావోయిస్టు రహిత జిల్లాగా మార్చాలని ఆర్గనైజేషన్ హోంగార్డ్స్ అడిషినల్ డీజీపీ స్వాతి లక్రా అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం ములుగు జిల్లా పోలీస్ తనిఖీకై ఉదయం ఆర్ అండ్ బి అతిథి గృహానికి చేరుకున్న అడిషినల్ డీజీపీకి ములుగు జిల్లా ఎస్పీ డా.శబరీష్ పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు గౌరవవందనం చేసారు. ఈ తనిఖీలో భాగంగా ఆర్ అండ్ బి అతిథి గృహంలో ములుగు జిల్లాకు చెందిన పోలీస్ అధికారులతో సమావేశమయిన అడిషినల్ డీజీపీ కి ముందుగా ములుగు జిల్లా విభాగం పనీతీరును, శాంతి భద్రత నియంత్రయణలో భాగంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలపై జిల్లా ఎస్పీ పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీజీపీ మాట్లాడుతూ నేర నియంత్రణలో ములుగు జిల్లా పోలీస్ చేస్తున్న కృషిని, శాంతి భద్రతల్లో తీసుకుంటున్న రక్షణ చర్య లను, లోక్ అదాలత్ ద్వారా కేసుల సత్వర పరిష్కారానికి చేస్తున్న కృషిని ప్రశంసించారు. అలాగే మహిళలకు సంబంధించి ఫిర్యాదులకు అధిక ప్రధాన్యత ఇవ్వాల్సి వుంటుందని, మహిళ రక్షణకై ఏర్పాటయిన షీ టీం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, షీ టీంలో ఇచ్చే ఫిర్యాదుల విషయం అధికారులు సున్నితంగా వ్యహహరించాల్సి వుంటుందని, బాధితులకు న్యాయం కల్పించడంతో పాటు నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, డయల్ 100 నుండి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలని, సైబర్ నేరాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు తప్పక కేసు నమోదు చేయాలని, కోర్టుల్లో ట్రయల్స్ లో ఉన్న కేసులను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, ప్రధానంగా విద్యార్థుల్లో ట్రాఫిక్, మత్తుపదార్థాలు, సైబర్ నేరాలు, ర్యాగింగ్లపై అవగాహన కల్పించేందుకు ప్రతి కళాశాలలో సేఫ్టీ వుమెన్, యాంటీ డ్రగ్స్, ట్రాఫిక్ స్టేఫ్టీ, ర్యాగింగ్ కు లోను కాకుండా యాంటీ ర్యాగింగ్ కమిటీలుక్లబ్బున్ను ప్రతి పీఎస్ పరిధిలో ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని, వీటీపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, బాలకార్మికుల వ్యవస్థ నిర్మూలకోసం నిరంతరం తనీఖీలు కోనసాగించాలని అడిషినల్ డీజీపీ తెలిపారు. అనంతరం జాకారంలోని డిటిసి సెంటర్ ను, ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లోని డాగ్ స్కాడ్, ప్రస్తుత డిపిఓ భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమములో ములుగు జిల్లా ఓఎస్డి గీతే మహేష్ బాబా సాహెబ్ ఐపీఎస్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ సదానందం, ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ, ములుగు డిఎస్పి రవీందర్ తో పాటు ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐ లు ఎస్సైలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేయూ రిజిస్ట్రార్ గా ప్రొఫెసర్ రామచంద్రం

హసన్పర్తి, జనవరి 31, మేజర్ న్యూస్ సూర్య: కాకతీయ విశ్వవిద్యాలయ నూతన రిజిస్ట్రార్ గా ఆచార్య వి. రామచంద్రం ను నియమిస్తూ వైస్ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, అడ్మినిస్ట్రేషన్ విభాగ సహాయ రిజిస్ట్రార్ సిహెచ్ ప్రణయ కుమార్ ఉత్తర్వులు జారీ చేసారు.



# విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలి

**బాల్య దశ నుంచే విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేయాలి**

**పాఠశాలలో విద్యార్థుల సమస్యలను ఉపాధ్యాయులు గుర్తించాలి**

**ముగిసిన కెరియర్ గైడెన్స్ ,కౌన్సిలింగ్**

**జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉండ్రాతి సుజన్ తేజ**

వరంగల్ జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య): తరగతుల వారీగా విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించే విధంగా విద్యాబోధన చేయాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉండ్రాతి సుజన్ తేజ ఉపాధ్యాయులకు సూచించారు.వరంగల్ జిల్లా స్థాయి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు కెరియర్ గైడెన్స్, కౌన్సిలింగ్ పై ఏర్పాటుచేసిన రెండు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.పాఠశాలకు రాని విద్యార్థులను గుర్తించి,వారు ప్రతీ రోజు పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యాప్రమాణాలు పెంచాలని,పాఠశాలలో విద్యార్థుల సమస్యలను గుర్తించాలని అన్నారు.రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భారతి ఇచ్చినటువంటి అంశాల పైన అవగతం చేసుకుని విద్యార్థులందరికీ వారి జీవితంలో ఉపయోగపడే విధంగా కెరియర్ గైడెన్స్ పైన సలహాలిస్తూ బాల్యదశ నుంచే విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేయాలని ఉపాధ్యాయులను కోరారు.ఈ కార్యక్రమంలో డి.సి.ఈ వి కృష్ణమూర్తి,రిసోర్స్ పర్సన్ కృష్ణారెడ్డి, సురేష్,నాగేశ్వరరావు మరియు నాగార్జున రావు,140 మంది ఉపాధ్యాయులు,స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారదాబాయి పాల్గొన్నారు.

# కోటగుళ్ళు శిల్ప సంపద అద్భుతం

**కాగ్ సీనియర్ ఆడిట్ అధికారి శివకుమార్**

**స్వామివారికి ప్రత్యేక పూజలు**

గణపురం,జనవరి 31 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయులు నిర్మించిన కోటగుళ్ల శిల్ప సంపద ఎంతో అద్భుతమని కాగ్ సీనియర్ ఆడిట్ అధికారి శివకుమార్ అన్నారు.కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శుక్రవారం ఆయన స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. భూపాలపల్లి జిల్లాకు అధికారిక కార్యక్రమంలో భాగంగా వచ్చిన సందర్భంగా కోట గుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోటగుళ్ళు ఆలయం రామప్ప నిర్మాణాన్ని పోలిన విధంగా ఉందని ఇక్కడి శివలింగం ఎంతో అద్భుతంగా ఉందని అన్నారు. ఆలయాన్ని సందర్శించి స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం ఆలయ అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట అసిస్టెంట్ ఆడిట్ అధికారి రవికుమార్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్ లు ఉన్నారు.







## గ్రీన్ ఫీల్ హైవే పనులకు రైతులు ఆటంకాలు కలిగించవద్దు

భూపాలపల్లి ఆర్డీవో రవి చిట్యాల, జనవరి31 మేజర్ న్యూస్: గ్రీన్ ఫీల్ హైవే పనులకు రైతులు, లబ్ధిదారులు ఎలాంటి ఆటంకాలు కలిగించ రాదని భూపాలపల్లి ఆర్డీవో రవి అన్నారు, శుక్రవారం మండలంలోని గిద్దెముత్తారం, కాల్వపల్లి గ్రామాలను సందర్శించి రైతులతో ఆర్డిఓ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్డీవో రవి మాట్లాడుతూ జాతీయ, గ్రీన్ ఫీల్ హైవే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమైనందున పనులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూసుకోవాలని సూచించారు. రైతులు ఏదైనా సమస్య ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ నల్లబెల్లి హేమ రైతులు, రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.




# విద్యతో మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

**సంద్రగూడెం గుత్తి కోయ గుంపు పిల్లలకు నోట్ పుస్తకాలు పంపిణీ**

**కొత్త వ్యక్తులకు ఆశ్రయం కల్పించకూడదు**

**ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్**

ఏటూరునాగారం. జనవరి 31.మేజర్ న్యూస్ సూర్య : విద్యతో మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్ అన్నారు.ములుగు జిల్లా ఎస్పీ శబరీష్. ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఆదేశాల మేరకు. సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు శుక్రవారం మండలంలోని సంద్రగూడెం గుత్తి కోయ గుంపును సందర్శించారు. గుత్తి కోయ గూడెంలో విద్యాభ్యసిస్తున్న పిల్లలకు నోట్ పుస్తకాలు. పెన్నులు. తిను బండారాలు పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన





మాట్లాడుతూ. చదువు అనేది ఒక నిచ్చెన లాంటిది మనం ఎంత చదివి ముందుకు వెళుతుంటే అంత పైకి మనల్ని తీసుకెళ్తుంది. నువ్వు చదివే ప్రతి పుస్తకం నీకు ఏదో ఒకటి నేర్పిస్తూనే ఉంటుంది దాన్ని నువ్వు గ్రహించినప్పుడే ఒక్కొక్క మెట్టు పైకి ఎక్కగలవు గూడెంలో పిల్లలు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకొని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని. చదువుకోవడం వల్ల కలిగే లాభాలు. గౌరవ మర్యాదలు చదువు ప్రాముఖ్యతను గుత్తి కోయ పిల్లలకు గుత్తి కోయలకు క్షుణ్ణంగా వివరించారు. గూడెంలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకొని రావాలని పోలీస్ శాఖ తరపున సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. గూడెంలో కొత్త వ్యక్తులకు ఆశ్రయం కల్పించకూడదని. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదు. అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్స్ సిఆర్పి ఎఫ్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

### -పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 31,మేజర్ న్యూస్ (సూర్య ): విద్యార్ధులకు నాణ్యమైన బోజనాన్ని మెనో ప్రకారం అందజేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని శనిగాపురం, కంకర బోర్డు జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలు, బాలికల ఆశ్రమ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మద్యాహ్న బోజనంలో విద్యార్ధులకు వడ్డిస్తున్న మెను వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్ధుల ను బోజనము ఎలా ఉందని విద్యార్ధులను అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ వారు సరఫరా చేసే సామాగ్రి నాణ్యత వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెను ప్రకారం రుచికరమైన బోజనాన్ని అందించాల న్నారు.డైనింగ్ హాలును, కిచెన్ షెడ్ ను, తనిఖీ చేసారు. చుట్టూ పరిసరాలను పరిశుభ్రతను పాటిస్తూ విద్యార్ధులకు పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలన్నారు. టాయిలెట్ల ను తనిఖీ చేసి శుభ్రంగా ఉంచాలని అన్నారు. పట్టణంలోని కంకరబోర్డు ప్రాంతంలోని జిల్లా పరిషత్ పాటశాలను తనిఖీ చేసి మద్యాహ్న బోజనం మెను ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు.ప్రతి విద్యార్థి యొక్క సామర్థ్యాలను అంచనా వేస్తూ సబ్జెక్టుల వారీగా విద్యా బోధనలు అందించాలని సూచించారు, నూరు శాతం ఫలితాలను సాధించేందుకు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు నిత్యం కృషి చేయాలని తెలిపారు.ఈ తనిఖీలో సంబంధిత పాఠ శాల ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు ఉన్నారు.








# ప్రమాదాల నివారణకు రహదారులపై

# హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి

### ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

### రహదారి భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, జనవరి 31 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రమాదాల నివారణకు రహదారులపై హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏఎస్పీ పండారి చేతన్ నితిన్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రహదారి భద్రతపై జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ, ఇతర ప్రధాన రహదారులు కలిసే ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్ లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్న చోట్లలో ప్రమాద హెచ్చరిక సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, రోడ్డుకు ఇరువైపులా దట్టంగా పెరిగిన మొక్కల కొమ్మలను తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ జాతీయ రహదారి, శామీర్పేట్, ఉడుముల ఆసుపత్రి నుంచి యశ్వంతాపూర్, నెల్లుట్ల బ్రిడ్జి వద్ద, రాఘవపూర్ శివారు నుంచి బస్టాండ్ వరకు, ఛాగల్ శివారు నుంచి బస్టాండ్ వరకు పెండింగ్ లో ఉన్న రోడ్డు పునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తిచేయాల న్నారు. జనగామ మున్సిపాలిటీ పరిధిలోని డివైడర్ ల వద్ద, పెంబర్తి,



నిడిగొండ, పాలకుర్తి నియోజకవర్గంలోని వావిలాల, మల్లంపల్లి, ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని కరుణాపురం, చిన్న పెండ్యాల గ్రామాల వద్ద టోల్ గేట్ వద్ద ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా రెయిలింగ్, సీసీ కెమెరాలు, లైటింగ్ ను, రేడియం లైటింగ్ తో హెచ్చరిక బోర్డులను, ప్రమాద సూచిక బోర్డులను, పాదాచారుల క్రాసింగ్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. రహదారుల నుంచి నిర్దేశిత దూరం పాటించే విధంగా మద్యం దుకాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్, రహదారుల శాఖ అధికారులను ఆదేశించారు.అదే విధంగా ప్రమాదాలు జరగకుండా ఎన్జీఓల సహకారంతో బ్యారికేడ్ లను ఏర్పాటు చేయాలని, జిల్లాలో 90 శాతం మేర ద్విచక్ర వాహనదారుల ప్రమాదాలు జరుగుతున్నాయని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. పోలీసు, రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా పాఠశాలల, కళాశాలల బస్ చోదకులతో సమావేశాలను నిర్వహించి, అవగాహన కల్పించాలని, అలాగే ప్రత్యేక డ్రైవ్ ద్వారా శిరస్త్రాణం లేని ద్విచక్ర వాహనదారులకు జరిమానాలు విధించాలని తెలిపారు. మైనర్ లు ద్విచక్ర వాహనం నడిపితే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదవుతాయని స్పష్టం చేశారు.రహదారి భద్రతా ప్రమాణాలను ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ తెలిపారు. సమీక్ష సమావేశంలో జిల్లా రవాణా అధికారి జీవి. శ్రీనివాస్ గౌడ్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఘనపూర్ (స్టేషన్) ఏసీపీ భీం శర్మ, సంబంధిత జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలలో గెలుపోటములు సహజం

### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

### క్రికెట్ లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం



వరంగల్ టౌన్ ,జనవరి 31, మేజర్ న్యూస్ సూర్య: క్రీడలలో గెలుపోటములు సహజమని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని విజేతలకు ట్రోఫీ లను షీల్ లను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం ను పురస్కరించుకొని బల్దియా పరిధిలోని కార్పొరేటర్లు కాంట్రాక్టర్లు, మీడియా, అధికారులు, సిబ్బందికి క్రికెట్, షటిల్, క్యారమ్స్, చెస్, క్యారమ్స్, టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ చైర్, బ్యాడ్మింటన్ తదితర క్రీడాంశాలలో పోటీలు నిర్వహించడం జరిగిందని, క్రీడాకారులు వారి నైపుణ్యాన్ని ప్రదర్శించి క్రీడా స్ఫూర్తిని చాటారని, ఇలాంటి క్రీడలు ఉద్యోగులు సిబ్బందికి మానసిక శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయని అన్నారు. స్వతహాగా తాను కూడా ఒక క్రీడాకారిణి అని చిన్నతనం నుండే తనకు క్రీడల పట్ల మక్కువ ఉందని, ప్రతి 3 నెలలకు ఒకసారి ఇలాంటి పోటీలు నిర్వహించడానికి గల అవకాశాలను పరిశీలిస్తామని కమిషనర్ తెలిపారు. ఈ సందర్భం గా క్రికెట్ పోటీలో విజేతగా నిలిచిన శానిటేషన్ జట్టు రన్నర్ గా నిలిచిన టౌన్ ప్లానింగ్ జట్లకు కమిషనర్ ట్రోఫీ లను ప్రధానం చేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర ,సీఎంహెచ్వో రాజారెడ్డి, హెచ్ ఓ రమేష్ ,ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ , డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి ,రవీందర్, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కంది పంట కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్



జనగామ అర్బన్, జనవరి 31 ,మేజర్ న్యూస్ సూర్య: జనగామ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో కంది పంట కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శుక్రవారం అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంది పంట సాగు చేసిన రైతులు తమ పంటకు రాష్ట్ర ప్రభుత్వం మార్కుఫెడ్ ద్వారా ఒక క్వింటాకు మద్దతు ధర రూ. 7550 రూపాయలు కల్పించి కొనుగోలు చేస్తున్నందున రైతులందరూ తమ పంటను విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలని కలెక్టర్ కోరారు. రైతులు కూడా తమ పంటను ప్రమాణాల కనుగుణంగా శుభ్రపరచి ఏఈఓ వద్ద ధ్రువీకరణ పత్రంతో పాటు తమ పట్టాదారు పాసుబుక్ , ఆధార్ కార్డు , బ్యాంకు





అకౌంట్ నెంబర్ జిరాక్స్ కాపీలను వెంట తీసుకొని రావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మార్క్ ఫెడ్ అధికారి రంజిత్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి నరేంద్ర , వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్ , వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ సెక్రటరీ శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత మన అందరి బాధ్యత

### ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు రక్షించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు సూర్యప్రతినిధి, జనవరి 31 : రహదారి భద్రత మన అందరి బాధ్యత అని, సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మసోత్సవం ముగింపు సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రం లోని రవాణా శాఖ కార్యాలయం నుంచి 'రహదారి సురక్ష అభియాన్-శ్రద్ధ రోడ్డు భద్రత' అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. జెండా ఊపి ప్రారం భించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. రహదారి భద్రత మన అందరి బాధ్యత అని, సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా మని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ ని బంధనలు పాటించి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు రక్షించాలని సూచించారు. రోడ్డు భద్రత మాసోత్సవాలను జనవరి 1 నాడు ప్రారంభించి జిల్లా లో రవాణా శాఖ అధికారులు ట్రాఫిక్ రూల్స్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత లో ప్రజలు భాగస్వామ్యం అయితే ప్రమాదాలు నివారించ వచ్చని ఆయన తెలిపారు. వాహనాలను అందరూ జాగ్రత్తగా నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు





# పోలీస్ క్రీడల్లో రాణించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏసీపీలు

హనుమకొండ సూర్య ప్రతినిధి, జనవరి 31, మేజర్ న్యూస్ సూర్య: కరీంనగర్ జిల్లా కేంద్రం లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ కు చెందిన ఏసీపీలు మధుసూదన్, అనంతయ్య, జితేందర్ రెడ్డి లు రాణించారు. బ్యాడ్మింటన్ క్రీడలో 55 వయస్సు విభాగం డబుల్స్ లో జితేందర్ రెడ్డి – మధుసూదన్ జోడి బంగారు పతకాన్ని గెలుచుకోగా, బ్యాడ్మింటన్ 50 వయస్సు డబుల్స్ విభాగంలో జితేందర్ రెడ్డి – అనంతయ్య జోడి రజిత పతకాన్ని గెలుచుకోగా, టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీల్లో ఏసీపీ లు మధుసూదన్ – అనంతయ్య జోడీ కాంస్య పథకం గెలుచుకున్నారు. బ్యాడ్మింటన్ సింగిల్స్ లో జితేందర్ రెడ్డి కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తో పాటు జట్టు మేనేజర్ నాగయ్య ఏసిపిలకు కు అభినందనలు తెలిపారు.

# పాఠశాలల్లో చేపడుతున్న మరమ్మత్తులను వేగవంతం గా పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

తరిగొప్పుల జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య): జనగామ మండలం వడ్లకొండ, లింగాల గణపురం మండలం కుందారం జిల్లా పరిషత్ హై





స్కూల్ లలో చేపడుతున్న మరమ్మత్తు పనులను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ సంబంధిత అధికారులతో సందర్శించి పరిశీలిం



చారు. ప్రధానంగా అత్యవసరమైన పనులను త్వరగా చేపట్టి పూర్తి చేయాలన్నారు.పనులను నాణ్యతతో చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.అదనపు కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ మండల విద్యాశాఖ అధికారులు ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సైన్స్ తోనే సమగ్ర అభివృద్ధి



నెక్కొండ జనవరి 31: సైన్స్ తోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని నెక్కొండ ఎంఈఓ రత్నమాల అన్నారు. నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ ను ప్రారంభించి మాట్లాడారు. పాఠశాల స్థాయి నుండి సైన్స్ సబ్జెక్టు అభ్యసించడం కష్టమనే భావనను విడనాడి సైన్స్ పట్ల అభిరుచిని పెంచుకోవాలన్నారు. నెక్కొండ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రంగారావు మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మక శక్తులను, శాస్త్రీయ వైఖరులను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్టులు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. టాలెంట్ టెస్ట్ మండల ఇన్చార్జులు సురేందర్ రెడ్డి, బెజుగం సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్టులు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. మండల స్థాయి విజేతలను ప్రకటించారు. మండల స్థాయిలో ప్రతిభ చాటి జిల్లా స్థాయికి ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రకటించారు. నెక్కొండ టి జి ఆర్ ఎస్ కు చెందిన విద్యార్థులు తంగెళ్లపల్లి సిరి చందన, బొండి లక్ష్మీ ప్రసన్న, అప్పల రావు పేట హై స్కూల్ విద్యార్థి మండ అశ్విత మండల స్థాయిలో పేపర్లుగా నిలిచి జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనాలననున్నారు. విజేతలకు హెడ్మాస్టర్ రంగారావు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్లు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, విజయ భాస్కర్, పూర్ణిమ సరిత లక్ష్మి రమేష్ వినయ్ కుమార్ సంపత్ తదితరులు పాల్గొన్నారు

### హలో బీసీ రాజకీయ యుద్ధభేరికి తరలిరావాలి

**ముదిరాజ్ మహాసభ జిల్లా యువత ఉపాధ్యక్షులు ముద్రవేణి సురేష్**



మల్లూర్, జనవరి 31 మేజర్ న్యూస్ సూర్య :ఫిబ్రవరి 2వ తేదీ ఆదివారం రోజున ఆర్ట్స్ కళాశాలలోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ ప్రాంగణంలో నిర్వహించనున్న బిసి రాజకీయ యుద్ధబేరికి మండల ముదిరాజ్ బంధువులు అందరూ తరలి రావాలని కోరుతూ,ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డా' బండా.ప్రకాష్ ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా యువత ఉపాధ్యక్షులు ముద్రవేణి సురేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో చలో వరంగల్ బిసి గర్జన మీటింగ్ సంబంధించిన పోస్టర్ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు అక్కినేని సమ్మయ్య ముదిరాజ్,ఆకుల నర్సింగంఉపాధ్యక్షులు కుంట సదానందం, దుండి రమేష్, బొంతల శంకర్, ముద్రవేణి నితిన్,కుంట భూమయ్య, కుంట సది,చిగురికి క్రాంతి కుమార్,గోస్కుల ప్రశాంత్ చొప్పరి రాకేష్, రాజమల్లు, ఓదెలు,తిరుపతి,రాజేష్ పాల్గొన్నారు.

# అంగన్వాడీ సెక్టార్ రివ్యూ మీటింగ్

కన్నాయిగూడెం, జనవరి 31(మేజర్ న్యూస్ సూర్య): శుక్రవారం రోజున సెక్టార్ రివ్యూ మీటింగ్ కన్నాయిగూడెం మండలంలో సీడీపీఓ ఆధ్వర్యంలో తుపాకులగూడెం -1 అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించడం జరిగింది. సీడీపీఓ ఆధ్వర్యంలో పిల్లలు యొక్క మైలు రాళ్లు గుర్తించడం కొరకు పిల్లలు యొక్క శారీరక అభివృద్ధి మేధో అభివృద్ధి బాషా మరియ



అక్షరాస్యత అభివృద్ధి సృజనతామాత సంస్కృతిక అభివృద్ధి సామాజిక భావోద్వేగంగా పిల్లలు యొక్క మంచి అలవాట్లు పెంపొందించుటకు టీచర్లు సులువుగా పిల్లలకు రోజు వారి కార్యక్రమా లు భోదించుట కొరకు మహిళా శిశు సంక్షేమ వారు ప్రవేశ పెట్టిన ప్రియదర్శిని బుక్ ను సీడీపీఓ ద్వారా టీచర్స్ కు అందించడం జరిగింది.మరియు స్కూల్ పరిధిలో ఉన్న 8 అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్స్ సీడీపీఓ ప్రేమలత సూపర్వైజర్ పుష్పావతి యూనిఫామ్స్ అందించడం జరిగింది.( NHTS app )సీడీపీఓ న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టమ్ లో ప్రతి ఒక్క గ్రామం లో ఉన్న లబ్ధిదారులను గర్భిణీ , బాలింతలు ను. 0-6 సంవత్సరాల పిల్లలను రిజిస్ట్రేషన్ చేసుకొని ప్రతి ఒక్క బిడ్డకు గర్భిణీ కు బాలింతలకు అంగన్వాడీ




యొక్క సేవలను ప్రతి యొక్క తల్లీ పొందేవిధముగా టీచర్ బాధ్యత తీసుకోవాలని చెప్పడం జరిగింది.




# సాయిబాబా దేవాలయంలో ఉచిత మెగా ఆర్తో జనరల్ వైద్య శిబిరం

### వైద్య శిబిరము సద్వినియోగం చేసుకోండి

**సాయిబాబా దేవాలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్**

ఏటూరునాగారం జనవరి 31మేజర్ న్యూస్ సూర్య : ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఫిబ్రవరి 2 వ తేది ఆదివారం రోజున ఉదయం 9గంటల 2గంటల వరకు సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో న్యూ వన్ అపోలో హాస్పిటల్ ఏటూరునాగారం మరియు దాత్రి ఆర్థోపెడిక్ సైకియాట్రి హాస్పిటల్ వరంగల్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఉచితంగానే మందులు కూడా పంపిణీ చేస్తున్నామని దేవాలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పెండ్యాల ప్రభాకర్ మాట్లాడుతూ డాక్టర్ అంబటి విజయకుమార్ ఎముకలు కీళ్ల వెన్నుముక వైద్యనిపుణులు కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స వైద్య నిపుణులు, డాక్టర్ నమ్రత దేవులపల్లి నరములు మానసిక వైద్య నిపుణులు, డాక్టర్ రామారావు బీపీ షుగర్ జనరల్ వైద్యనిపుణులు వీరి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించబడును. ఏటూరునాగారం సబ్ డివిజన్ ప్రజలుఈ ఉచిత మెగా వైద్య శిబిరం ను సద్వినియోగం చేసుకోగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతాల



కుమార్, బచ్చు సతీష్ కుమార్, చిందుకూరి వెంకటరావు, కడివెండి నరసింహ చారి, చింతలపల్లి మైనర్ బాబు, అటిక సతీష్, రెబ్బల లక్ష్మణ్, ఆకుల వెంకటరామ్ నర్సయ్య, కోడం ప్రశాంత్, వావిలాల గౌరయ్య, ఎగ్గడి జగదీష్, మాదరి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

### భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం

**రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్ రవి**

టేకుమట్ల జనవరి 31 మేజర్ న్యూస్ సూర్య : టేకుమట్ల మండలంలో గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే లో భూములు కోల్పోతున్న రైతులందరికీ న్యాయం జరిగేలా చూస్తామని భూపాలపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి ఎన్ రవి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా టేకుమట్ల తహసిల్దార్ కార్యాలయంలో గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే లో భూములు కోల్పోతున్న రామకృష్ణాపూర్( టి )గ్రామ రైతులతో తహసిల్దార్ కే విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశానికి భూపాలపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి ఎన్ రవి హాజరై మాట్లాడుతూ గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే లో భూములు కోల్పోతున్న రైతులు ఎవరు అధైర్య పడవద్దని, వారికి సరియైన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, అలాగే భూముల విలువలు పెంచడానికి ఆర్బిటేషన్ కింద దరఖాస్తులు సమర్పించడం,



తదితర అంశాలపై ఆర్డిఓ ఎన్ రవి రైతులకు భరోసా కల్పించారు. ఈ సమావేశంలో టేకుమట్ల తహసిల్దార్ కె విజయలక్ష్మి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, రామకృష్ణాపూర్( టి ) గ్రామ రైతులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హామీలను విస్మరిస్తున్న కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి

చిట్యాల, జనవరి 31 మేజర్ న్యూస్: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని చల్లగిరిగ గ్రామంలో మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు రూ. 2 లక్షల రుణ మాఫీ, పూర్తి కాలేదని, రైతు బంధు పథకం ద్వారా కొందరి రైతులకు వేసి మిగిలిన రైతులకు అన్యాయం చేసింది అన్నారు. మహిళలకు ఇస్తామన్న నెలకు రూ. 25 వందలు, వివాహం చేసుకున్న యువతీలకు తులం బంగారం, వృద్ధులకు రూ. బ్ 4 వేల పెన్షన్ ఏటు పోయిందని విమర్శించారు. అనంతరం నూతన గ్రామ కమిటీ అధ్యక్షులుగా దావు తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులుగా రావుల శ్రీనివాస్, సిరిపెల్లి సారన్న, ప్రధాన కార్యదర్శిగా రావుల సురేష్, కొల్లూరి మొగిలి, కార్యదర్శిగా అరెల్లి కుమారస్వామి, జంగా లక్ష్మణ్, అల్లే స్వామి, మ్యదరి రాజు, నోముల వేణు, కోశాధికారి కర్రె సతీష్ రెడ్డి, బొనగని సదయ్య, నోముల రాజయ్య తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, కర్రే అశోక్ రెడ్డి, ఎండి రబ్బాని, నాయకులు పిట్ట సురేష్, మండల



ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్ గౌడ్, మడికొండ రవీందర్రావు, ఇంచర్ల తిరుపతి, నోముల నాగరాజు, మ్యాదర స్వామి పోశాల రాజు, నీలి శ్రీనివాస్ రెడ్డి, జంగ లక్ష్మణ్, కనవెని అశోక్, ఇంచర్ల రాకేష్, గొల్లపల్లి రాజు, సిద్దోజు శ్రీకాంత్, సావటి ప్రవీణ్, సిరిపల్లి మురళి, దామేర రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ డైరీ ఆవిష్కరణ



గణపురం రూరల్ జనవరి 31 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కేటిపిపి లో శుక్రవారం తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ డైరీ ని చీఫ్ ఇంజనీర్ ప్రకాష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భూపతి శ్రీనివాస్, కార్యదర్శి బండ రామచందర్ నాయకులు కే రవి, అజీజ్ ఖాన్ అఫ్జల్, సూరారపు శ్రీనివాస్ రావు, సిరికొండ మహేష్, రెడ్డి ప్రణయ్,ఇ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.




## విద్యుత్ ఏఈ మణిదీప్ కు ఘన సన్మానం

టేకుమట్ల జనవరి 31 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో విద్యుత్ సహాయక ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న మణిదీప్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న సందర్భంగా టేకుమట్ల మండలం క్యాజువల్ కార్మికులు శాలువా కప్పి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ విద్యుత్ ఏఈ మణిదీప్ ఇలాంటి మరెన్నో అవార్డులు పొంది, జిల్లాలనే ఉత్తమ ఉద్యోగిగా సేవలు చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు గడ్డం కిరణ్, రాస మల్ల సురేందర్, గవాస్కర్, రమేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం మండల కమిటీ ఎన్నిక



టేకుమట్ల జనవరి 31 మేజర్ న్యూస్ సూర్య : పద్మశాలి సంఘం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పద్మశాలి జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి అడ్డ గట్ల శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం చేనేత విభాగం నాయకులు ఆడేపు సంపత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎలగొండ రాజేంద్రప్రసాద్, అడ్డగట్ల శ్రీధర్లు హాజరై ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టేకుమట్ల మండల పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడిగా దూడం రాజు, ఉపాధ్యక్షులు ఆడిచర్ల బలరామమూర్తి, ప్రధాన కార్యదర్శి కుడికాల రాజేందర్, సహాయ కార్యదర్శి ఆనందపు రాజేందర్, కోశాధికారి నాగుల సాంబశివుడు, ప్రచార కార్యదర్శి పెంట రంజిత్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా గాజుల ఓదెలు, ఉష కోయల శంకర్, కోమాకుల హనుమంత్, పెంట రంజిత్, బండి మహేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన పద్మశాలి సంఘం టేకుమట్ల మండల అధ్యక్షులు దూడం రాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను నూతన మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న పద్మశాలి సంఘం రాష్ట్ర జిల్లా మండల నాయకులందరికీ నా ప్రత్యేక కృతజ్ఞతలు అని, పద్మశాలి కుల బాంధవుల సమస్యలపై నిరంతరం పోరాడుతానని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం యువజన విభాగం రాష్ట్ర నాయకులు శ్రావణ్, మండలంలోని వివిధ గ్రామాల పద్మశాలి సంఘం సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎంరేవంత్ రెడ్డి, సింగపురం ఇందిర చిత్ర పటాలకు పాలాభిషేకం

స్టేషన్ ఘనపూర్,జనవరి 31,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్, శివునిపల్లి, చాగల్ గ్రామ పంచాయతీలను కలిపి మున్సిపాలిటీగా ప్రకటించినందుకు నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మహిళ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి మౌనిక ఆధ్వర్యంలో పలు మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర చిత్రపటాలకు పాలభిషేకం చేశారు.శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో మౌనిక అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కొన్ని నెలల క్రితం సింగపురం ఇందిర స్టేషన్ ఘనపూర్ గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా ప్రకటించాలని సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.ఇందుకు సానుకూలంగా స్పందించి మున్సిపాలిటీగా ప్రకటించినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మున్సిపాలిటీ కావడం కోసం కృషి చేసిన సింగపురం ఇందిరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు సింగపురం రాజు, మాజీ ఎంపీటీసీ సింగపురం దయాకర్,మండల ప్రధాన కార్యదర్శి సింగపురం నాగయ్య,కాంగ్రెస్ పార్టీ మహిళ మండలాధ్యక్షురాలు చింత జ్యోత్స్నా, నాయకులు భిక్షపతి,తీగల మహేందర్,మాజీ చిల్పూర్ గుట్ట చైర్మన్ యాదవ రెడ్డి,జీడీ కొర్నేల్,భైరపాక, దివాకర్, చేపూరి రాజశేఖర్,మణి, గాదె శ్రీధర్, నారగొని పద్మా,నారగొని సరితా, ప్రణతి తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రిన్సిపల్ భిక్షపతికి ఘన సన్మానం



చిట్యాల, జనవరి31 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చిన సందర్భంగా శుక్రవారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శాలువ తో సన్మానం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచారం కార్యదర్శి పుల్ల మల్లయ్య మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా గురుకులం ప్రిన్సిపాల్ గా గోల్కొండ బిక్షపతి చేస్తున్న సేవలు గుర్తించి 2 సార్లు అవార్డు రావడం గొప్ప విషయం అని కొనియాడారు. ఈ కార్యక్రంలో సరిగొమ్ముల రాజేందర్, గోల్కొండ సురేష్, గుర్రం తిరుపతి, గుర్రం రాజమౌళి, పాముకుంట్ల చందర్, కట్కూరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా కెటి పిపి లో నిరసన



గణపురం రూరల్ జనవరి 31 మేజర్ న్యూస్ సూర్య: చండీగర్ ఉత్తర ప్రదేశ్ విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కె టి పి పి లో శుక్రవారం నిరసన తెలిపారు. కె టి పి పి బ్రాంచ్ అధ్యక్షులు ఇనుగాల కుమార్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్కో యూనిట్ చిలువేరు మల్లయ్య. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చే జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని లేకుంటే దేశవ్యాప్తంగా విద్యుత్ కేంద్రాల ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ పెరుమండ్ల కృష్ణమూర్తి. జెన్కో జాయింట్ సెక్రెటరీ కోడెపాక కిరణ్. బ్రాంచ్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూమయ్య. నరసయ్య. రాకేష్. రాజేందర్. నారాయణ. పాల్గొన్నారు.



## వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

### వచ్చే 10 రోజుల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 31 మేజర్ న్యూస్: వచ్చే వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని రానున్న 10 రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం నిర్వహించాలని జిల్లాకలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాల్లో గ్రామ పంచాయితీ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడి ఓలు, ఎంపీఓలు, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ రాబోవు వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను అదేశించారు. ఫిబ్రవరి 1 తేది నుండి 10 రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న బోర్లు, చేతి పంపులు, పైపులైను లీకేజీలు, కొత్త పైపులైన్లు ఏర్పాటు, గేట్ వాల్స్ లీకేజీలను గుర్తించి నివేదిక అందచేయాలని ఆదేశించారు. గ్రామాలలో మంచినీటికి సంబంధించి ఏదైనా సమస్య ఉండి మిషన్ భగీరథ ద్వారా నీరు సరఫరా జరగకపోతే ప్రత్యామ్నయంగా గ్రామాలలోని ప్రైవేటు బోరు వెల్స్, బావులను గుర్తించాలని సూచించారు.నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో నీటి సరఫరాకు ట్యాంకర్లను పంపడానికి కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. గత వేసవిలో సమస్య ఎదురైన గ్రామాల్లోనే కాక అన్నిచోట్ల నీటి పంపులు, పైపులను తనిఖీ చేస్తారని, ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించి వచ్చే ఐదు నెలల పాటు నీటి సరఫరా సాగేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు, మండల ప్రత్యేక అధికారులు, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపిఓలు పాల్గొన్నారు.

## పీఎం అవార్డ్స్‌కు ప్రతిపాదనలను

# వెబ్‌సైట్‌లో నమోదు చేయాలి



### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, జనవరి 31, మేజర్ న్యూస్ సూర్య: పీఎం అవారడ్స్ కోసం తగిన ప్రతిపాదనలతో వివరాలను వెబ్సైట్లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్లో శుక్రవారం సాయంత్రం సంబంధిత శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. 2022 ఏప్రిల్ నుంచి 2024 డిసెంబరు చివరి తేదీ వరకు వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించిన వివరాలతో సమగ్ర నివేదికలను రూపొందించాలన్నారు. పీఎం అవార్డుల కోసం మొత్తం మూడు కేటగిరీలలో 14 అంశాలకు సంబంధించిన వివరాలను వెబ్సైట్లో నమోదు చేయాలన్నారు. హర్ ఘర్ జల్ యోజన, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, పీఎం విశ్వకర్మ, ప్రధానమంత్రి ఆవ్సాయోజన, పీఎం స్వా నిధి, అంగన్వాడీ, పోషన్ అభియాన్, ప్రధానమంత్రి మాతృ వందన యోజన, పీఎం సూర్య ఘర్ ముఫ్ఫ్బిజిలి యోజన, మిషన్ ఇంద్రధనస్సు, రైతులు, మత్స్యకారులు, పశుపోషకులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పథకం అమలు చేస్తున్న వివరాలను సమగ్రంగా నివేదించాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఆదనవు కలెక్టర్



సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, ఆయా శాఖల అధికారులు డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎఓ అనురాధ, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, డివి హెచ్ ఓ బాలకృష్ణ, డిపిఆర్ఈ ఇజ్జగిరి, డిసిపిఓ శ్రీదేవి, బల్దియా ఉప కమిషనర్ ప్రసన్నారాణి, మెప్మా టీఎంసీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు వేయాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 31 మేజర్ న్యూస్: నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా వేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాల్లో నేషనల్ డి వార్మింగ్ డే జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటి సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఫిబ్రవరి 10న తీసుకొని వారికి తిరిగి 17 న అల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 69,652 మంది పిల్లలు గుర్తించడం జరిగిందని జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వైద్యాధికారి నుండి మొదలు కొని ఆశా సిబ్బంది వరకు డి వార్మింగ్ డే లో భాగస్వాములు కావాలని ఆదేశించారు. చిన్నారులకు వైద్య సిబ్బంది పర్యవేక్షణ లో మాత్రమే మాత్రలు ఇవ్వాలని పేర్కొన్నారు. పంచాయతీ అధికారులు గ్రామాలలో టామ్ టామ్ వేయించి అల్బెండజోల్ మాత్రల వాడకం గురించి విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, చైల్ హెల్త్ ప్రోగ్రాం అధికారి డా ప్రమోద్ వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.




# బిసి రాజకీయ యుద్దబేరికి పెద్ద ఎత్తున తరలిరావాలి

## ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు

## ఆకుల సుభాష్ ముదిరాజ్



గణపురం రూరల్ జనవరి 31 మేజర్ న్యూస్ సూర్య: పిబ్రవరి 2 ఆదివారం ఆరట్స్ కళాశాల లోని ప్రొపెసర్ జయ శంకర్ సార్ ప్రాంగణంలో నిర్వహించ నున్న బి సి రాజకీయ యుద్ధబేరికి జిల్లా ముదిరాజ్ బంధువులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆకుల సుభాష్ ముదిరాజ్ శుక్రవారం విజ్ఞప్తి చేశారు. జిల్లా లోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు మహిళలు యువత అధిక సంఖ్యలో సభకు వచ్చి విజయవంతం చెయాలని తెలంగాణ ఏర్పడ్డ తర్వాత తొలి బి సి సభ వరంగల్ లొ జరుగుతుందని ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యంగా భావిస్తూ ఒక సైనుకుడిలా సభ విజయవంతానికి ప్రయత్నం చేయాలనీ కోరారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మనకు ఆ సభ వేదిక ద్వారా పెద్దలు దిశ నిర్దేశం చేస్తారని ఆయన అన్నారు.

# బీసీ రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయండి



జఫర్ గడ్, జనవరి 31మేజర్ న్యూస్ సూర్య: ఫిబ్రవరి 2న వరంగల్ ఆరట్స్ కాలేజ్ మైదానంలో నిర్వహించనున్న బీసీ రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మేడారపు సుధాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీసీ సంఘాలతో కలిసి బీసీ రాజకీయ యుద్ధభేరి గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో రాష్ట్రావ్యాప్తంగా ఉన్న బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే లక్ష్యంగా నిర్వహిస్తున్న ' బిసి రాజకీయ యుద్ధభేరి ' సభను బిసి కుల సంఘాల మేధావులు ముందుండి నిర్వహించనున్న బిసి రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కలిసి రావాలని తీన్మార్ మల్లన్న కు అండగా అండగా నిలిచి బీసీ రిజర్వేషన్లు సాధించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి నరేష్ గౌడ్ బీసీ నాయకులు తాళ్ల పెళ్లి సుభాష్ గౌడ్, విజయ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ , మాచర్ల రమేష్ గౌడ్, అంజయ్య, యాదగిరి, బైరి అనిల్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శతచండి మహారుద్ర సహస్ర పట్టాభిషేక కుంబాభిషేక మహోత్సవములు

కాళేశ్వరం జనవరి 31(మేజర్ న్యూస్ సూర్య): శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరంలో జగద్గురు శృంగేరి పీఠాధిపతుల ఆశీస్సులతో తుని తపోవన పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి వారి కరకమలములచే లోక కళ్యాణార్థమై తేదీ 07.02.2025 శుక్రవారం నుండి 09.02.2025 ఆదివారం వరకు శతచండి మహారుద్ర సహస్ర ఘటాభిషేక కుంభాభిషేక మహోత్సవములు నిర్వహించబడును. తేదీ 09.02.2025 రోజున ఉదయం 10 : 42 గంటలకు మహా కుంభాభిషేకం జరుపబడును. కుంభాభిషేకములో 2516/- రూపాయలు చెల్లించిన దాతలకు కుంభాభిషేకం తర్వాత శేష వస్త్రములు కలశ ప్రసాదం ఇవ్వబడును. విరాళం చెల్లించువారు కౌంటర్లో లేదా దేవస్థానం ఆఫీసులో చెల్లించి రసీదు పొందగలరని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎస్ ,మహేష్ తెలిపారు.

# బీసీ రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలి

## తెలంగాణ గౌడ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు : కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్

గీసుగొండ జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య) ఫిబ్రవరి 2న ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో హాలో బీసీ చలో వరంగల్ పేరిట నిర్వహిస్తున్న బీసీ యుద్దబేరి గర్జన సభను విజయవంతం చేయాలని తెలంగాణ గౌడ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.శుక్రవారం బీసీ రాజకీయ యుద్ధభేరి గోడపత్రికలను వరంగల్ రంగశాయిపేటలోని ఎల్లమ్మ దేవాలయంలో గౌడ సంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరిం





చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు మొదటి నుంచి అన్యాయమే జరుగుతుందని,తక్కువ శాతం ఉన్న కులాలకు దక్కుతున్న ఫలాలు బీసీలకు దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.బీసీలకు మొదటి నుంచి అన్యాయమే దక్కుతుందని,ఈ పోరాటం బీసీల కోసం ప్రత్యేకించిందని అన్నారు.రాజకీయ చైతన్యం బీసీ కులాల్లో రానంతవరకు బీసీలకు న్యాయం జరగదని ఆయన తెలిపారు. ఫిబ్రవరి 2న జరిగే బీసీ రాజకీయ సభకు అన్ని బీసీ కుల సంఘాల నాయకులు,బీసీలు ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయనే కోరారు.కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల లక్ష్మణ్ గౌడ్,హన్మకొండ జిల్లా అధ్యక్షులు శ్రీపతి గోపి గౌడ్,వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డమీద రమేష్ గౌడ్,గట్టు రమేష్ గౌడ్,పట్టాపురం ఏకాంతం గౌడ్,పాలకుర్తి శ్రీనివాస్,రంగు కుమార్ గౌడ్,సట్ల శ్రీనివాస్,విలాసాగరం శ్రీనివాస్,కత్తి ఎల్ల గౌడ్,రంగు జనార్ధన్ గౌడ్,సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# టీచర్స్ లయన్ క్లబ్ సేవలు అభినందనీయం

## మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్ రావు

నర్సింహులపేట,జనవరి31 సూర్య మేజర్ న్యూస్: టీచర్స్ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం అని మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని గోపాతండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రూ. 5వేల విలువగల ప్లేట్లు, గ్లాసులు ,పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా సామాగ్రిని అందిం చిన టీచర్స్ క్లబ్ చింతల సురేష్ ను అభినందించారు. అనంతరం ఎంఈఓ రామ్మోహన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరో హించాలని తల్లిదండ్రులకు, గురు వులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. అనం తరం టీచర్స్ క్లబ్ అధ్యక్షుడు చింతల సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కొరకు తమ వంతు కృషి చేస్తు న్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దనాగారం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జానకి సుమన,టీచర్స్ క్లబ్ కోశాధికారి ఎద్దు వెంకన్న,పూర్వ అధ్యక్షుడు కొండ నరసింహ రెడ్డి,రాయపల్లి యాకయ్య,క్లబ్ ప్రతినిధులు హుంగ ర్,చైర్మన్ తోట రమేష్,గోపాతండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వప్న, శ్యామల, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.




# లక్ష డప్పులు వేల గొంతుకలు సభను విజయవంతం చేయండి

## నంది అవార్డు గ్రహీత ప్రజా కవి మిట్టపల్లి సురేందర్ కోట గుళ్ళ లో పోస్టర్ ఆవిష్కరణ

గణపురం, జనవరి 31 మేజర్ న్యూస్ సూర్య: లక్ష డప్పులు వేల గొంతుకలు సభను విజయవంతం చేయాలని నంది అవార్డు గ్రహీత ప్రజా కవి మిట్టపల్లి సురేందర్ అన్నారు. శుక్రవారం గణపురం మండల కేంద్రంలోని కోట గుళ్ళు లో సభ పోస్టర్లను ఆవిష్కరించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూమాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేస్తున్న ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం చివరి దశకు చేరిందని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ జరిగి తీరాల్సిందే అని ఫిబ్రవరి ఏడవ తేదీన హైదరాబాద్ మహానగరంలో లక్ష డప్పులు వేల గొంతుకలు అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేస్తున్న ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ ఉద్యమం మహోన్నతమైనదనిఈ ఉద్యమానికి తెలంగాణ రాష్ట్రంలోని కవులు కళాకారులు, మేధావులు, విద్యావేత్తలు, ఆయా కుల సంఘాల పెద్దలు మద్దతుగా ఫిబ్రవరి ఏడవ తేదీన నిర్వహించే లక్ష డప్పులు వేల గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం



చేయడం కోసం తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మాదిగ పల్లె నుండి డప్పు సంకనేసుకుని హైదరాబాదు మహానగరాన్ని చేరుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు గోల్కొండ బుచ్చన్న,, అడువాల తిరుపతి పటేల్ డాక్టర్ పుల్లా శ్రీనివాస్ దూడపాక శంకర్ కర్ర రగోత్తం రెడ్డి దూడ పాక అఖిల్ పున్నం రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎకో టూరిజం పార్క్ ఎంపికకు

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి .ప్రావిణ్య

ధర్మసాగర్, జనవరి 31 ,మేజర్ న్యూస్ సూర్య: కుడా ప్రతిపాదించిన ఎకో టూరిజం పార్క్ ఏర్పాటు కొరకు ధర్మసాగర్ మండలంలోని ఇనుపరాతి గుట్టలో స్థలం ఎంపిక ను అధికారులు సమన్వయంతో పనిచేసి పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కు డా ప్రతిపాదించిన ఎకో టూరిజం పార్క్ స్థలం ఎంపిక కొరకు అటవీ, రెవెన్యూ, కు డా అధికారులు కలిసి స్థలాన్ని ఎంపిక చేయాలని సూచించారు. ఈ స్థలం ఎంపికను ఎలాంటి సమస్యలు రాకుండా పూర్తి చేసి కు డా కు అప్పగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పార్క్ ఏర్పాటయితే ప్రజలకు, పిల్లలకు సంబంధించి కార్యక్రమాలు ఉంటాయన్నారు. అలాగే హాట్ బెలూన్స్, వాటర్ స్పోర్ట్స్, రకరకాల పక్షులను చూడవచ్చని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి లావణ్య, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్ ,కు డా సిపిఓ అజిత్ రెడ్డి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.







# శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవాలయాన్ని పార్టీలకతీతంగా అభివృద్ధి చేసుకుందాం



### పరకాల నియోజకవర్గ ప్రజలపైన కుంకుమేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల, జనవరి 31, మేజర్ న్యూస్ సూర్య: శ్రీ కుంకుమేశ్వరస్వామి దేవాలయాన్ని పార్టీలకతీతంగా అభివృద్ధి చేసుకుందామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల పట్టణం లోని శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థాన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరైన్నారు. చైర్మన్ కొలుగూరి రాజేశ్వర్ రావు, ధర్మ కర్తల మండలి సభ్యులకు ఎమ్మెల్యే రేవూరి ఘనంగా





సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ కుంకుమేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధికి కుల మతాలకు రాజకీయాలకతీతంగా సహ కరించాలని కోరారు. ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఆలయ కమిటీ సభ్యులుగా సేవ చేసే అవకాశం స్వయనా భగవంతుడే కల్పించాడని పేర్కొన్నారు. దేవాలయాలు మనిషి మనిషిగా ముందుకు పోవడానికి దోహదపడతాయని, రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. పరకాల నియోజకవర్గ ప్రజలపైన కుంకుమేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హామీలను విస్మరిస్తున్న కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి

చిట్యాల, జనవరి 31 మేజర్ న్యూస్: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని చల్లగిరిగ గ్రామంలో మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు రూ. 2 లక్షల రుణ మాఫీ, పూర్తి కాలేదని, రైతు బంధు పథకం ద్వారా కొందరి రైతులకు వేసి మిగిలిన రైతులకు అన్యాయం చేసింది అన్నారు. మహిళలకు ఇస్తామన్న నెలకు రూ. 25 వందలు, వివాహం చేసుకున్న యువతీలకు తులం బంగారం, వృద్ధులకు రూ. బ్ 4 వేల పెన్షన్ ఏటు పోయిందని విమర్శించారు. అనంతరం నూతన గ్రామ కమిటీ అధ్యక్షులుగా దావు తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులుగా రావుల శ్రీనివాస్, సిరిపెల్లి సారన్న, ప్రధాన కార్యదర్శిగా రావుల సురేష్, కొల్లూరి మొగిలి, కార్యదర్శిగా అరెల్లి కుమారస్వామి, జంగా లక్ష్మణ్, అల్లే స్వామి, మ్యదరి రాజు, నోముల వేణు, కోశాధికారి కర్రె సతీష్ రెడ్డి, బొనగని సదయ్య, నోముల రాజయ్య తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, కర్రే అశోక్ రెడ్డి, ఎండి రబ్బాని, నాయకులు పిట్ట సురేష్, మండల



ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్ గౌడ్, మడికొండ రవీందర్రావు, ఇంచర్ల తిరుపతి, నోముల నాగరాజు, మ్యాదర స్వామి పోశాల రాజు, నీలి శ్రీనివాస్ రెడ్డి, జంగ లక్ష్మణ్, కనవెని అశోక్, ఇంచర్ల రాకేష్, గొల్లపల్లి రాజు, సిద్దోజు శ్రీకాంత్, సావటి ప్రవీణ్, సిరిపల్లి మురళి, దామేర రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ డైరీ ఆవిష్కరణ



గణపురం రూరల్ జనవరి 31 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కేటిపిపి లో శుక్రవారం తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ డైరీ ని చీఫ్ ఇంజనీర్ ప్రకాష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భూపతి శ్రీనివాస్, కార్యదర్శి బండ రామచందర్ నాయకులు కే రవి, అజీజ్ ఖాన్ అఫ్జల్, సూరారపు శ్రీనివాస్ రావు, సిరికొండ మహేష్, రెడ్డి ప్రణయ్,ఇ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.





## విద్యుత్ ఏఈ మణిదీప్ కు ఘన సన్మానం

టేకుమట్ల జనవరి 31 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో విద్యుత్ సహాయక ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న మణిదీప్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న సందర్భంగా టేకుమట్ల మండలం క్యాజువల్ కార్మికులు శాలువా కప్పి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ విద్యుత్ ఏఈ మణిదీప్ ఇలాంటి మరెన్నో అవార్డులు పొంది, జిల్లాలనే ఉత్తమ ఉద్యోగిగా సేవలు చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు గడ్డం కిరణ్, రాస మల్ల సురేందర్, గవాస్కర్, రమేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం మండల కమిటీ ఎన్నిక



టేకుమట్ల జనవరి 31 మేజర్ న్యూస్ సూర్య : పద్మశాలి సంఘం నూతన మండల కమిటీని ఎకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పద్మశాలి జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి అడ్డ గట్ల శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం చేనేత విభాగం నాయకులు ఆడేపు సంపత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎలగొండ రాజేంద్రప్రసాద్, అడ్డగట్ల శ్రీధర్లు హాజరై ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టేకుమట్ల మండల పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడిగా దూడం రాజు, ఉపాధ్యక్షులు ఆడిచర్ల బలరామమూర్తి, ప్రధాన కార్యదర్శి కుడికాల రాజేందర్, సహాయ కార్యదర్శి ఆనందపు రాజేందర్, కోశాధికారి నాగుల సాంబశివుడు, ప్రచార కార్యదర్శి పెంట రంజిత్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా గాజుల ఓదెలు, ఉష కోయల శంకర్, కోమాకుల హనుమంత్, పెంట రంజిత్, బండి మహేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన పద్మశాలి సంఘం టేకుమట్ల మండల అధ్యక్షులు దూడం రాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను నూతన మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న పద్మశాలి సంఘం రాష్ట్ర జిల్లా మండల నాయకులందరికీ నా ప్రత్యేక కృతజ్ఞతలు అని, పద్మశాలి కుల బాంధవుల సమస్యలపై నిరంతరం పోరాడుతానని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం యువజన విభాగం రాష్ట్ర నాయకులు శ్రావణ్, మండలంలోని వివిధ గ్రామాల పద్మశాలి సంఘం సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎంరేవంత్ రెడ్డి, సింగపురం ఇందిర చిత్ర పటాలకు పాలాభిషేకం

స్టేషన్ ఘనపూర్,జనవరి 31,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్, శివునిపల్లి, చాగల్ గ్రామ పంచాయతీలను కలిపి మున్సిపాలిటీగా ప్రకటించినందుకు నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మహిళ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి మౌనిక ఆధ్వర్యంలో పలు మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర చిత్రపటాలకు పాలభిషేకం చేశారు.శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో మౌనిక అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కొన్ని నెలల క్రితం సింగపురం ఇందిర స్టేషన్ ఘనపూర్ గ్రామపంచాయతీనీ మున్సిపాలిటీగా ప్రకటించాలని సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.ఇందుకు సానుకూలంగా స్పందించి మున్సిపాలిటీగా ప్రకటించినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మున్సిపాలిటీ కావడం కోసం కృషి చేసిన సింగపురం ఇందిరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు సింగపురం రాజు, మాజీ ఎంపీటీసీ సింగపురం దయాకర్,మండల ప్రధాన కార్యదర్శి సింగపురం నాగయ్య,కాంగ్రెస్ పార్టీ మహిళ మండలాధ్యక్షురాలు చింత జ్యోత్స్న, నాయకులు భిక్షపతి,తీగల మహేందర్,మాజీ చిల్పూర్ గుట్ట చైర్మన్ యాదవ రెడ్డి,జీడీ కొర్నేల్,భైరపాక, దివాకర్, చేపూరి రాజశేఖర్,మణి, గాదె శ్రీధర్, నారగొని పద్మా,నారగొని సరితా, ప్రణతి తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రిన్సిపల్ భిక్షపతికి ఘన సన్మానం



చిట్యాల, జనవరి31 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చిన సందర్భంగా శుక్రవారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శాలువ తో సన్మానం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచారం కార్యదర్శి పుల్ల మల్లయ్య మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా గురుకులం ప్రిన్సిపాల్ గా గోల్కొండ బిక్షపతి చేస్తున్న సేవలు గుర్తించి 2 సార్లు అవార్డు రావడం గొప్ప విషయం అని కొనియాడారు. ఈ కార్యక్రంలో సరిగొమ్ముల రాజేందర్, గోల్కొండ సురేష్, గుర్రం తిరుపతి, గుర్రం రాజమౌళి, పాముకుంట్ల చందర్, కట్కూరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా కెటి పిపి లో నిరసన



గణపురం రూరల్ జనవరి 31 మేజర్ న్యూస్ సూర్య: చండీగర్ ఉత్తర ప్రదేశ్ విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కె టి పి పి లో శుక్రవారం నిరసన తెలిపారు. కె టి పి పి బ్రాంచ్ అధ్యక్షులు ఇనుగాల కుమార్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్కో యూనిట్ చిలువేరు మల్లయ్య. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చే జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని లేకుంటే దేశవ్యాప్తంగా విద్యుత్ కేంద్రాల ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ పెరుమండ్ల కృష్ణమూర్తి. జెన్కో జాయింట్ సెక్రెటరీ కోడెపాక కిరణ్. బ్రాంచ్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూమయ్య. నరసయ్య. రాకేష్. రాజేందర్. నారాయణ. పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్యల పనితీరు భేష్





## ఎలుకుర్తి(హ) గ్రామాన్ని సందర్శించిన లడఖ్ రాష్ట్రానికి చెందిన అధికారుల బృందం

గీసుగొండ జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఎలుకుర్తి హవేలీ గ్రామంలోని మహిళా సంఘాల పనితీరు బాగుందని,వీటి ద్వారా అతివలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని లడఖ్ రాష్ట్రానికి చెందిన స్వయం సహాయక సంఘం అధికారుల బృందం కితాబు ఇచ్చింది. శుక్రవారం లడఖ్ రాష్ట్రానికి చెందిన ఎన్.ఆర్.ఎల్.ఎం,ఎస్.పి.ఎం ,డిపిఎమ్స్, బిపిఎమ్స్ స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు ఎలుకుర్తి గ్రామంలోని వకుల,వెన్నెల,కస్తూరి స్వయం సహాయక సంఘాలను ఎస్.పి.ఎం హసీనా ఆధ్వర్యంలో పరిశీలించి వారి పని విధానాన్ని,కేస్టడీని తెలుసుకున్నారు .రాష్ట్రంలోని ఎన్ఆర్ఎల్ఎం బృందం సభ్యులు సందర్శించారు.ఈ సందర్భంగా గ్రామంలో పేదరిక నిర్మూలనసంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను తెలుసుకుని అభినందించారు. అదేవిధంగా స్వయం సహాయక బృందాల పనితీరు,మహిళల ఆర్థిక పురోభివృద్ధి ఏ విధంగా అమలు చేస్తున్నారనే విషయంపై క్లుప్తంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని స్వయం సహాయక బృందాల ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు,వాటి పనితీరు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఓరుగల్లు సమైక్య అధ్యక్షురాలు అరుణ,ప్రగతి మండల సమైక్య అధ్యక్షురాలు కవిత,ఏపీఎం సురేష్,సి సి శోభ,వీవోఏలు పాల్గొన్నారు.




## నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు వేయాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 31 మేజర్ న్యూస్: నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా వేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాల్లో నేషనల్ డి వార్మింగ్ డే జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటి సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఫిబ్రవరి 10న తీసుకొని వారికి తిరిగి 17 న అల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 69,652 మంది పిల్లలు గుర్తించడం జరిగిందని జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వైద్యాధికారి నుండి మొదలు కొని ఆశా సిబ్బంది వరకు డి వార్మింగ్ డే లో భాగస్వాములు కావాలని ఆదేశించారు. చిన్నారులకు వైద్య సిబ్బంది పర్యవేక్షణ లో మాత్రమే మాత్రలు ఇవ్వాలని పేర్కొన్నారు.పంచాయతీ అధికారులు గ్రామాలలో టామ్ టామ్ వేయించి అల్బెండజోల్ మాత్రల వాడకం గురించి విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, చైల్ హెల్త్ ప్రోగ్రాం అధికారి డా ప్రమోద్ వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర,దినోత్సవ భారత్ పర్వ్ కార్యక్రమంలో పాల్గొన్న డీపీఆర్ఓ రాజేంద్ర ప్రసాద్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 31,మేజర్ న్యూస్ (సూర్య ): గణతంత్ర దినోత్సవ సందర్భంగా న్యూఢిల్లీ ఎర్ర కోట ప్రాంగణంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన భారత్ పర్వ్ లో మహబూబాబాద్ జిల్లా డీపీఆర్ఓ రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. తెలంగాణ శకటం, తెలంగాణ టూరిజం పెవిలియన్, ఫుడ్ కోర్ట్ ను రాజ్ గోండ్ గిరిజనుల గుస్సాడి, పేరిణి తాండవ నృత్యా కొమ్ముకోయ ప్రదర్శన జరిగిందన్నారు.తెలంగాణ సంస్కృతి, కళ వారసత్వం తెలంగాణ రాష్ట్ర సుస్థిర అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుంది...13వ శతాబ్దంలో రుద్రమ దేవి దార్శనిక నాయకత్వం నుండి ఉద్భవించిన తెలంగాణ వారసత్వం.రుద్రమ దేవి క్రీ.శ.1262-1289 మధ్య పాలించిందని, కాకతీయ యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వం 1213 లో నిర్మించిన అద్భుతమైన రామప్ప దేవాలయం, తెలంగాణలోని రామప్పను యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా ప్రకటించిందన్నారు. రుద్రమ పాలనను స్ఫూర్తిగా తీసుకుంటూనే ప్రస్తుత ప్రజా ప్రభుత్వం సంపూర్ణ సామరస్యంతో పాలన అందిస్తోందని,నేటి పాలనా ప్రగతికి అమలు చేస్తున్న అనేక పథకాలే ఇందుకు కారణమని తెలిపారు.ప్రాచీన వారసత్వం మరియు ఆధునిక నైపుణ్యాలు.ఇది కొత్త ప్రారంభం. చారిత్రక వైభవం, సాంకేతిక నైపుణ్యం తెలంగాణ చరిత్రకు గొప్ప వరం.అలాగే విభిన్న అందాలను ప్రదర్శించే సహజ మరియు సాంస్కృతిక పర్యాటక ప్రదేశాలతో రూపొందించిన తెలంగాణ రాష్ట్రం శకటం సందర్శకులను అమితంగా ఆకట్టుకుంటుంద న్నారు.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు పర్యాటక



ప్రదేశాలతో రూపొందించిన తెలంగాణ శకటాన్ని సందర్శకులు ఆసక్తిగా తిలకిస్తున్నారని తెలిపారు.ఈ సందర్భంగా డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, మాట్లాడుతూ ఈ వేడుకల్లో పాల్గొనే గొప్ప అవకాశం కల్పించిన స్పెషల్ కమిషనర్ హరీష్ , జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అడిషనల్ డైరెక్టర్ డి.ఎస్ జగన్, జాయింట్ డైరెక్టర్ ఎన్ .వెంకటేశ్వరరావు, లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు





## ఇనుగుర్తి డిప్యూటీ తాహాశీల్దారుగా పదవి బాధ్యతలు స్వీకరించిన తోట శ్రీనాథ్



ఇనుగుర్తి, జనవరి 31, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి డిప్యూటీ తాహాశీల్దారుగా తోట శ్రీనాథ్ గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు.

## జమలాపురం దర్గాలో ఘనంగా ముగిసిన గంధం, జెండా పండుగ ఉత్సవాలు...



కేసముద్రం,జనవరి 31, మేజర్ న్యూస్ (సూర్య): ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సూఫీ మత గురువు హజ్రత్ ఖాజా మొయి నుద్దీన్ చిష్తి ఉరఫ్ గరీబ్ నవాజ్ రహేతుల్లా అలై అజ్మేర్ షరీఫ్,రాజస్థాన్ వారి 813 సందల్,జెండా పండుగ గురువారం ప్రారంభమై ఉదయం దీపారాధన తో ముగిశాయి. ఖ్వాజా గరిబ్ నవాజ్ (రజి) వారి జెండా ను జమలాపురం దర్గా పీఠాధిపతి మొహమ్మద్ ఖాజా నసీరుద్దీన్ చిష్తీ నుండి జెండా ఊరేగింపుగా దర్గా కు తీసుకువచ్చి జెండాగతే వద్ద ప్రతి ష్టించారు. అనంతరం సూఫీ గురువు ఖాజా నసీరుద్దీన్ చిస్తి చే సలాం,ఫాతిహా పఠించారు, భక్తులందరూ ఆయురారోగ్యాలతో తమ జీవితంలో సంతోషంగా ఉండాలని దువా చేశారు. ఫాతేహ అనంతరం రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన సుమారు 300 మంది భక్తులకు కి లంగర్ (అన్నదానం) నిర్వహించారు. తర్వాత ప్రముఖ వరంగల్ ఖవ్వాల్ బృందం చేత ఖవ్వాలి కార్యక్రమం నిర్వహించా రు. ఈ దర్గా ఉత్సవాలకు ముఖ్య అతిధులుగా హజ్రత్ మహమ్మద్ మతీన్ చిష్తీ (కరీంనగర్), హజ్రత్ షేక్ నిజాముద్దీన్ చిష్తీ(ఖమ్మం), హజ్రత్ మహమ్మద్ కుతుబుద్దీన్ చిస్తి (గోదావరిఖని),మహబూబ్ చిష్తీ (వరంగల్), యాకుబ్ చిస్తీ (ఇల్లందు), వజీర్ చిష్తీ,యాకూబ్ చిష్తీ,ఫయాజ్,జానీ,శ్రీకాంత్, వహీద్, ఫయిాం, షఫీ,షరీఫ్, రంజాన్, ఖాజా,అజారుద్దీన్, నరసింహారావు,ఉపేందర్, సురేష్, బియబానిలు పాల్గొన్నారు.

## చిన్నారి యువాన్ ను ఆశీర్వదించిన సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్



కేసముద్రం,జనవరి 31, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం స్టేషన్, ఉప్పరపల్లి రోడ్డు లో శుక్రవారం నిర్వహించిన తరాల రాధ,రమేష్ దంపతుల కుమారుడు యువాన్ నామకరణ డోలా రోహణము వేడుకలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పాల్గొని యువాన్ ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని,ఆ దేవుడి ఆశీస్సులు తనకి ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టి. నమ్మాళ్వార్,తరాల వీరేష్ యాదవ్, చాగంటి శ్రీను, రవి,కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం








వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు

## పెద్ద ఎత్తున భక్తులు కన్యకా పరమేశ్వరి దేవిని దర్శించుకున్నారు

## ఆర్య వైశ్యుడు అంటే గొప్ప వంశస్థుడు, గౌరవింపతగినవాడు అని అర్థం

మహబూబాబాద్ టౌన్, జనవరి 31, మేజర్ న్యూస్(సూర్య):వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఆర్య వైశ్యులు అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళలు లలిత పారాయణం ఎంతో భక్తిశ్రద్ధలతో పాడారు. తెల్లవారు జామున వాసవీ మాత విగ్రహానికి పాలభిషేకం చేశారు. మరియు పూజలు నిర్వహించారు. అనంతరం కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ప్రత్యేకంగా పట్టువస్తులతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు కర్లపాటి హరిప్రసాద్,సెక్రెటరీ వొల్లాల సాయికృష్ణ, కోశాధికారి మిత్తింటి ఉపేందర్, చిదిరాల ఉమాశంకర్, చిక్కు రమణ గేల్లా మురళీధర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలి





## స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య.

కేసముద్రం,జనవరి 31, మేజర్ న్యూస్ (సూర్య): ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలని తాళ్లపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు కోట కనకయ్య అన్నారు. స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కోట కనకయ్య శుక్రవారం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఎంపీ యుపీఎస్ రంగాపురం, ఎంపీపీఎస్ ధర్మారం తండ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఆయా పాఠశాలలలోని ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ల తో పాటు వివిధ రిజిస్టర్ లను పరిశీలించారు. అదేవిధంగా రంగాపురం, ధర్మారం తండ పాఠశాలలలోని విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి ఉపాధ్యాయు లకు తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కోట కనకయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నిరుపేద విద్యార్థులు చదువుతున్నారని, ఉపాధ్యాయులు వృత్తినిబద్ధతతో పనిచేసి వారిని తీర్చిదిద్దాలని, చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. అదేవిధంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఇచ్చిన చెక్ లిస్ట్ ప్రకారం రెండు పాఠశాలల వారు డీఎస్ఈ ఎఫ్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ 100 శాతం పూర్తి చేసినందుకు, ఎఫ్ఎల్ఎన్,ఆధార్ వాలిడేషన్,పీటీఎం అప్ లోడింగ్, సీసీఈ ఎంట్రీ తదితర వివరాలు అన్ని పూర్తి చేసినందుకుగాను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య అభినందించారు. అదేవిధంగా పాఠశాలల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి ని విధిగా పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గోపాల శ్రీధర్, నాగనబోయిన వెంకటేశ్వర్లు తోపాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మెడికల్ షాప్ ను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి

కేసముద్రం, జనవరి 31, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని కల్వల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హనుమాన్ మెడికల్, జనరల్ స్టోర్ ను కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హనుమాన్ మెడికల్,జనరల్ స్టోర్ యజమాని ఆర్ఎంపి వైద్యులు శీలం శ్రీనివాస్ ను మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అభినందిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ,పీఎంపీ వైద్యుల సంఘం మండల ప్రెసిడెంట్ పిల్లి శ్రీనివాస్, డా. నజీర్ అహ్మద్, గ్రామ నాయకులు ఆకుల సుధాకర్,కూన భద్రాద్రి, చింతనూరి రమేష్, లింగాల పిచ్చయ్య,డొనికెని నాగేశ్వర్ రావు,డొనికెని వెంకన్న, నలమాస శ్రీను, బొల్లోజ్ వీరన్న, విజయ్, సామల దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి..




**సిపిఐ డిమాండ్**

కేసముద్రం,జనవరి 31, మేజర్ న్యూస్ (సూర్య): అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి,లేకుంటే భూపోరాటాలు తప్పవని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.అజయ్ సారధి రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ధర్మన్న భవన్ లో సిపిఐ మండల సమితి సమావేశం నాగరబోయిన కోటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బి.అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజవాదులను తరిమికొట్టడంలో సిపిఐ కీలక పాత్ర నిర్వహించిం దని అన్నారు, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమి,భుక్తి, విముక్తి నినాదంతో సిపిఐ పోరాటాలు నిర్వహించి 4,500 మంది త్యాగ ఫలితంతో నిజాం పాలన నుంచి విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమి పంచి 3 వేల గ్రామాలను చేసిందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా మతోన్మాద బిజెపికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాల న్నారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలతో పాటు,భూ పోరాటాలు చేసి పేదలకు భూమి పంచాలని పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మండల సహాయ కార్యదర్శి మందభాస్కర్, పాండురంగ చారి, చింతకుంట్ల వెంకన్న, వీరవెల్లి రవి ,ఎస్ కే ఇమామ్,చొప్పరి వెంకటయ్య, గుండెల కొమరయ్య, మంగి సురేష్, జూకంటి రవి, రాజ బోయిన శీను, మండ శీను, గుండెల కొమరయ్య, మంగి సురేష్, భూక్య దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన వారికీ ఘనంగా వీడ్కోలు కార్యక్రమం





**-పదవి విరమణ పొందిన ఎస్ఐ**

**భీమారెడ్డి, ఏఎస్ఐ తారాచంద్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 31,మేజర్ న్యూస్ (సూర్య ): పోలీస్ డిపార్ట్మెంట్లో 40 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకుని ఈరోజు పదవీ విరమణ చేసిన భీమారెడ్డి మరియు తారాచంద్ కు జిల్లా పోలీస్ కార్యాలయంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శాలువా కప్పి జ్ఞాపిక అందచేసి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా 40 సంవత్సరాల సర్వస్ పూర్తి చేసుకుని కానిస్టేబుల్ నుండి ఎస్.ఐ, ఏఎస్ఐ వరకు పదవోన్నతి పొంది ఉద్యోగ నిర్వహణలోఅంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని అన్నారు. పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు" అని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా,పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. అత్యవసరం అయినప్పుడు రిటైర్డ్ అయిన పోలీస్ అధికారుల సేవలు వినియోగించుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు,సీఐ దేవేందర్,ఆర్.ఐ నాగేశ్వర్రావు పదవి విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడికి పదవి విరమణ వీడ్కోలు





తరిగొప్పుల జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య) తరిగొప్పుల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రోజున మచ్చ చిరంజీవులు,స్కూల్ అసిస్టెంట్(ఇంగ్లీష్) గారి ఉద్యోగ విరమణ ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమంను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బానోతు రవీందర్ మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థులను ఒక ఉన్నత స్థాయికి తీసుకువచ్చేందుకు అహర్నిశలు కృషిచేసి, జిల్లాస్థాయిలో అవార్డులకు పొంది, పదవీ విరమణ పొందడం సంతోషించ దగ్గ విషయం అన్నారు. పదవీ విరమణ పొందిన తరువాత సమాజసేవలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. 28 సంవత్సరాలలో ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగాహాతీర్చిదిద్దారని గుర్తు చేశారు. ఉద్యోగ విరమణ పొందిన శ్రీమతి శ్రీ మచ్చ చిరంజీవులు-రుక్మిణి దంపతులు మాట్లాడుతూ నాకు ఉద్యోగ జీవితంలో నందు తనకు సహకరించిన అందరికీహాపేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారుహాపదవి విరమణ పొందుతున్న దంపతులను ఉపాధ్యాయ బృందం శాలువాలు కప్పి, మెమొంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీమతి నెల్లుట్ల జానకి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మొగిలిచర్ల చంద్రమౌళి, మెట్టు గారి ఐలయ్య, పింగళి విజయపాల్ రెడ్డి, బిట్ల రవిశంకర్, తరిగొప్పుల గ్రామపంచాయతీ కార్యదర్శి బండి భాగ్యలక్ష్మి వివిధ సంఘాల జిల్లా, మండల స్థాయి నాయకులు,ఉపాధ్యాయులు పాలెపు విజయ, గాదె జోసెఫ్ బేబి,మహ్మద్ యూసుఫ్ పాషా, ఆవుల అమర్నాథ్,దొంతుల శ్రీనివాస్,గూడ నాగరాణి, మారోజు కవిత శ్రీ,అజహర్ సుల్తానా, నాగవెల్లి అనిత, తెజావత్ శ్రీనివాస్, పుప్పాల సుమలత, ఎం రవి, పాకాల కుమారస్వామి, గొపగాని సంధ్య కౌడ లక్ష్మీనారాయణ,జంగ బాబు, తాడికొండ మహాలక్ష్మి, కన్నారపు అనూష, కరుణ,ఆర్ట్ టీచర్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం





తరిగొప్పుల జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య)వైశ్యుల ఆరాధ్య కులదేవతైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజున మండల కేంద్రంలోని శివాలయంలో పురోహితులు చెప్పాలా సతీష్ శర్మ వారి ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు ప్రత్యేక పూజలు పూజలతో పాటు కుంకుమ పూజ కూడా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు జిడిగం బిక్షపతి లక్ష్మీనారాయణ వేణుగోపాల్ కృష్ణమూర్తి రవితేజ శ్రీనివాస్ శివశంకర్ కనకయ్య మహేష్ రామ రాజేశం రాజు శేఖర్ రాజు చంద్రశేఖర్ వేణుగోపాల్ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పౌరహక్కులకు భంగం కలిగించొద్దు

**తహసిల్దార్ నాగేశ్వర చారి**





తరిగొప్పుల జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య)సమాజంలో ఎవ్వరి హక్కులకు భంగం కలిగించవద్దని తరిగొప్పుల తాహసిల్దార్ నాగేశ్వర చారి అన్నారు మండలంలోని నర్శపూర్ గ్రామపంచాయతీలో పౌర హక్కుల దినోత్సవం పురస్కరించుకొని వారు హాజరై మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పురుష అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరికి హక్కులకు భంగం కలిగించకుండా చూడాలన్నారు హక్కులకు భంగం కలిగితే అట్టి వారి పైన చట్టపరమైన చర్యలు ఉంటాయని కుల మత వివక్ష అంటరానితనం నిర్మించడానికి అన్ని రకాల కులాలు వర్గాలు మతాలకు ఎలాంటి గొడవలకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవీందర్ పంచాయతి కార్యదర్శి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చర్లలో ఘనంగా గద్దర్ జయంతి వేడుకలు.



హసన్పర్తి, జనవరి 31, మేజర్ న్యూస్ (సూర్య).గ్రేటర్ వరంగల్ 1వ డివిజన్ లోని ముచ్చెర్ల లో శుక్రవారం తెలంగాణ పోరాట యోధుడు ప్రజా యుద్ధ నౌక గద్దర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన బీఆర్ ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమంలో తన ఆట పాటలతొ ఊరూరా తిరిగి ప్రచారం చేశారు, భూమి, భుక్తి పోరాటాలను ముందుండి నడిపి అసమానతలను రూపు మాపెందుకు తన గొంతుతొ ప్రజలను చైతన్య వంతులను చేసి పీడిత వర్గాల గొంతుకగా నిలిచి, పాటనే అస్త్రంగా మార్చుకుని ప్రజా ఉద్యమాల్లో సాంస్కృతిక విప్లవానికి మార్గం చూపిన ప్రజా గాయకుడు గద్దర్ అని అన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు, చిర్ర రాజేష్, చిర్ర శ్రవణ్, శాతిరి భిక్షపతి, తెలుకుంట్ల సతీష్, కుమార్ రెడ్డి, వెంకటేష్, గోపి , హరిష్ , రాము, సుభాష్, జగన్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## చీటింగ్ కేసులో 14 రోజులు జైలు శిక్ష

తరిగొప్పుల జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య)ఓ వ్యక్తిని 14 రోజులు జైలు శిక్ష అమలైందని తరిగొప్పుల ఎస్సై భానోత్ శ్రీదేవి అన్నారు వారు తెలిపిన వివరాల ప్రకారం తరిగొప్పుల మండలంలోని మరియాపురం గ్రామానికి చెందిన బి రెడ్డి అనిల్ రెడ్డి అతని భార్య అయినా బి రెడ్డి మరియా లీనా అనే ఇద్దరు వ్యక్తులు అదే గ్రామానికి చెందిన బి రెడ్డి ఎన్నారెడ్డి దగ్గర 79 లక్షలు అల్లం శైలజ వారి వద్ద 42 లక్షల రూపాయలు తమ అవసరాల నిమిత్తం అప్పుగా తీసుకున్నాడు పైసలు ఇచ్చినవారికి తిరిగి ఇవ్వకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు విసిగిపోయిన ఇన్నారెడ్డి మరియు శైలజా ని ఇద్దరు వ్యక్తులు స్థానిక పోలీస్ స్టేషన్లోభార్యాభర్తల పైన 2024 సంవత్సరంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వారిద్దరిపైన పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు కేసులో భాగంగా బి రెడ్డి అనిల్ రెడ్డి పరారీలో ఉండగా వారి భార్య అయిన బి రెడ్డి మరియాలేన ను శుక్రవారం రోజున జిల్లా కోర్టులో హాజరు పరచగా కేసును విచారించి మరియా లీనా పైన 14 రోజుల జైలు శిక్ష విధించారని పోలీసు అధికారులు తెలిపారు మరియాపురం గ్రామానికి చెందిన ఇంకొంతమంది బాధితుల నుండి సుమారు రెండు కోట్ల 66 లక్షల రూపాయలు అవసరం నిమిత్తం తీసుకొని ఇవ్వకుండా తిరుగుతున్నాడని పోలీసు అధికారులు తెలిపారు.

### నిషేధిత గుడుంబా స్వాధీనం చేసుకున్న పోలీసులు

### ఇద్దరు మహిళలపై కేసు నమోదు




శాయంపేట, జనవరి 31, మేజర్ న్యూస్ సూర్య : మండలంలో కొప్పుల గ్రామంలో శుక్రవారం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి ఇందిరాగాంధీ విగ్రహం వద్దకు చేరుకోగానే అనుమానాస్పదంగా ఇద్దరు మహిళలు చేతిలో యూరియా సంచులతో కనిపించగా వారిని విచారించి సంచులను తెరిచి చూడగా నిషేధిత 50 లీటర్ల గుడుంబా ( నాటు సారా ) వారి వద్ద లభించిందని,దానిని స్వాధీనం చేసుకుని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై పరమేష్ తెలిపారు.

# ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో సీసీ కెమెరాలను రద్దు చేయాలి.

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చిన ప్రైవేటు జూనియర్ కాలేజ్ అసోసియేషన్ సభ్యులు.

హసన్పర్తి, జనవరి 31, మేజర్ న్యూస్ (సూర్య). హనుమకొండ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో శుక్రవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని వరంగల్ ప్రైవేట్ జూనియర్ కాలేజ్ యాజమాన్య ప్రతినిధులు కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఫిబ్రవరి 3 నుండి జరిగే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు సీసీ కెమెరాలు పర్యవేక్షణలో జరపాలని ఇంటర్ బోర్డు కొత్త నిబంధనలు పెట్టడం జరిగింది అని, దీని వలన ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు వ్రాసే విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతారని అన్నారు. ఇంజనీరింగ్, మెడికల్, డిగ్రీ మరియు పీజీ ప్రాక్టికల్లో సీసీ కెమెరాల నిబంధన లేదని, కేవలం ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలో సీసీ కెమెరాలు పెట్టడం ద్వారా విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని, కావున ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో సీసీ కెమెరా నిబంధన ఎత్తివేయాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారికి ప్రైవేట్ జూనియర్ కాలేజీ యాజమాన్య ప్రతినిధులు బృందం వివరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రైవేట్



జూనియర్ కాలేజి అసోసియేషన్ అధ్యక్షులు వద్దిరాజు సత్యనారాయణ రెడ్డి, సభ్యులు షైన్ కుమార్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, పెంతల అశోక్ రెడ్డి, జక్కుల రాజు, సురేందర్ రెడ్డి, కందకట్ల నరేందర్, ఐలి కర్ణాకర్, సందీప్, చంద్రమౌళి, మురళి, దబ్బట మహేష్, తిరుపతి రెడ్డి, ఇంద్రసేన రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సిగ్నల్స్ పై విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన





### ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్

నడి కూడ జనవరి 31 మేజర్ న్యూస్:జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవంలో భాగంగా శుక్రవారం నడి కూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిగ్నల్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులందరినీ గ్రామంలోని ప్రధాన కూడలి లా వద్దకు తీసుకువచ్చి ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ సిగ్నల్స్ యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేశారు.అందరూ తూచా తప్ప కుండా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తలకు హెల్మెట్ ధరించాలని,కారులో ప్రయాణించేవారు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలని, చిన్నపిల్లలు (మైనర్ )లకు వాహనాలు నడపరాదని, వాహన దారులు సరైన పత్రాలు కలిగి ఉండాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు రాజకుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలతో ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లు తుందని, దీనితో కుటుంబాలు రోడ్డున పడతాయని తెలిపారు. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ ప్రశాంత జీవనం కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకవత్ దేవ, బత్తుల రవీందర్ మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# 28 లీటర్ల నాటు సారాయి- రెండు మోటార్ సైకిల్స్ సీజ్

### ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి

గూడూరు జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య): 28 లీటర్ల నాటు సారాయి రెండు మోటార్ వెహికల్స్ సీజ్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి అన్నారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గుడుంబా ను నిర్మూలించేందుకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు జరుగుతున్న స్పెషల్ డ్రైవ్ లో భాగంగా శుక్రవారం రోజున గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కేసముద్రం మండలం లోని మేఘ్య తండా శివారులో రూట్ వాచ్ నిర్వహించి ఒక స్కూటీ ని 8 లీటర్ల నాటు సారాయిలను సీజ్ చేయడం జరిగిందని అనంతరంగూడూరు మండలం బొల్లేపల్లి శివారులో రూటు వాచ్ నిర్వహించి ఒక పల్సర్ బైక్ ని 20 లీటర్ల నాటు సారాయితో సీజ్ చేసి, లకావత్ రవి . మేఘ్య తండా కేసముద్రం మండలం మహబూబాబాద్ జిల్లా.2) గుగులోతు లఖన్ చర్ల తండా, నెక్కొండ మండలం వరంగల్ జిల్లా చెందిన ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగిందనిఈ రూట్ వాచ్ లో గూడూరు సిఐ భిక్షపతి సిబ్బంది బుచ్చయ్య, సుధాకర్, నరేష్, నందకిషోర్, గద్దర్, సాయిరాం, కిషోర్ పాల్గొన్నారు అని ఆయన అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ శ్రీ కమలహాసన్ రెడ్డి



ఆదేశాల మేరకు నాటు సారా కేంద్రాలపై నాటు సారా ముడి సరుకు రవాణా దారులపై నిఘా పెంచామని, నాటు సారా తయారుచేసిన, అమ్మిన, కొనినా, రవాణా చేసిన, నాటు సారా తయారీకి ఉపయోగించు ముడి పదార్థాలైన బెల్లం, పట్టిక, నాటు సారా తయారీకి వాడే చెక్కర ఈస్టులను కూడా అక్రమంగా రవాణా చేసిన నిల్వచేసిన అటువంటి వారిపై చట్టపరంగా కథనం అయిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



మొగుళ్లపల్లి, జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య )జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేషన్ డీలర్ సంక్షేమ సంఘం క్యాలెండర్ ను భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు.తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు భత్తుల రమేష్ బాబు కార్యవర్గానికి సంబంధించిన భూపాలపల్లి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నార గోని ఎల్లస్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి నిమ్మల భద్రయ్య ఆధ్వర్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపుఆఫీసులో క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు ఎల్ల స్వామి గౌడ్ మాట్లాడుతూ మాకు గౌరవ వేతనం ఇవ్వాలని, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీని కోరగా ప్రభుత్వం మా రేషన్ డీలర్లకు గౌరవ వేతనం 5000 రూపాయలు ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టిన విషయాన్ని గుర్తు చేస్తూ మాకు గౌరవ వేతనం ఇప్పించాలని. డీలర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి మాకు ఇప్పించే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి మీ యొక్క సమస్యలను మీకు గౌరవ వేతనం ఇచ్చే విధంగా సీఎం దృష్టికి తీసుకువెళ్లి తప్పకుండా మీకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడి రమేషు, ఉపాధ్యక్షులు సుధా బాలకిషన్, చేన్నపురం రమేష్, కోశాధికారి గడ్డం రాజేందర్, ముఖ్య సలహాదారు లు పెండ్లి సునీత ,భూపాలపల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శి బొచ్చు లక్ష్మి, కార్యవర్గ సభ్యులు ఉడుత రజిత, జిల్లాలోని వివిధ గ్రామాల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

### మొగుళ్లపల్లి మండల డిటిఎఫ్ కమిటీ ఎన్నిక అధ్యక్షుడిగా తోటపల్లి మహేష్, ప్రధాన కార్యదర్శిగా ఎండి సిరాజుద్దీన్





మొగుళ్లపల్లి జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య )వృత్తి నిబద్ధత, సామాజిక న్యాయం" అనే లక్ష్యమే ధ్యేయంగా పనిచేస్తున్న డిటి ఎఫ్ మండల కమిటీని చిట్యాల జడ్.పి.హెచ్.ఎస్ లో ఎన్నుకున్నారు.మొగుళ్లపల్లి మండల డి టి ఎఫ్ ప్రధాన అధ్యక్షుడిగా తోటపల్లి మహేష్, ప్రధాన కార్యదర్శిగా ఎండి సిరాజుద్దీన్, ఉపాధ్యక్షులు గా శ్రీనివాస్, రాణి ,రాజేందర్, కార్యదర్శులుగా ఎల్ రాజేశ్వరరావు, సిహెచ్ వెంకటస్వామి, ఎండి అబ్దుల్ రహీం, డి. ఇందిరాజిల్లా కౌన్సిలర్లు: జి శ్రీనివాస్ రెడ్డి, కే సదానందం రిటైర్డ్, జి రవీందర్ రెడ్డి, కే రవీందర్ ఆడిట్ కమిటీ కన్వీనర్, ఉయ్యాల సురేందర్ ఆడిట్ కమిటీ సభ్యులుగా ఏం శ్రీలత, బి మౌనిక లు ఎన్నికయ్యారు.

# వీఎమ్ఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో జాగృతి పోలీస్ కళాబృందం ప్రదర్శన







### డ్రగ్స్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి ఎస్సై జానీ పాషా

ధర్మసాగర్ జనవరి 31 ( మేజర్ న్యూస్) డ్రగ్స్, మాదకద్రవ్యాలపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని ధర్మసాగర్ ఎస్ఐ జానీ పాష కోరారు. ధర్మసాగర్ మండలం రాంపూర్ గ్రామంలోని వి ఎం ఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో జాగృతి పోలీస్ కళాబృందం నిర్వహించిన కార్యక్రమానికి ఎస్సై ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. వరంగల్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశానుసారంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు రోడ్డు ప్రమాదంలో చాలామంది వృత్తి వద్ద పడుతున్నారని విషయాన్ని ఎస్ఐ గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి ట్రాఫిక్ నియమ నిబంధనలు పై అవగాహన కలిగి ఉండాలని, సైబర్ క్రైమ్స్ జరుగుతున్న నైట్ రోజుల్లో చదువుకున్న విద్యార్థులు హెల్ప్ లైన్ నెంబర్ 1930 గురించి తమ తల్లిదండ్రులకు తెలియజేసి సైబర్ తమ్ముడు తమ రక్షించుకోవాలని అన్నారు. షీ టీం ద్వారా మహిళలకు అనేక సదుపాయాలు అందిస్తున్నామని, డయల్ 100 గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ జానీ పా, కళాశాల ప్రిన్సిపల్ ఎల్లయ్య, హెడ్ కానిస్టేబుల్ మోహన్, కళాశాల ఉపాధ్యాయులు, కళాబృందం ఇన్చార్జి నాగమణి ,సభ్యులు విలియం తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 2న జరిగే బీసీ గర్జన సభను విజయవంతం చేయాలి



### - తీన్మార్ జయ్

శాయంపేట, జనవరి 31, మేజర్ న్యూస్ సూర్య : ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్ హనుమకొండ లో ఫిబ్రవరి 2న జరిగే బీసీ గర్జన సభకు బీసీ కులాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షులు తీన్మార్ జయ్ పిలుపునిచ్చారు.శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఫిబ్రవరి 2న హనుమకొండ లోని సైన్స్ కాలేజీ గ్రౌండ్లో తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో జరిగే హలో బీసీ చలో వరంగల్ మహా బీసీ గర్జన సభకు బీసీ కులాలు అధిక సంఖ్యలో పాల్గొని, బీసీ ఐక్యతను చాటి విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా బీసీ నాయకులతో కలిసి పోస్టర్ ను విడుదల చేశారు. అనంతరం తీన్మార్ జయ్ మాట్లాడుతూ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను వెంటనే రద్దు చేయాలని పార్లమెంటులో బీసీలకు కులగలను ప్రకారం రిజర్వేషన్ కల్పించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కులగలన రిజర్వేషన్ల ప్రకారం రిజర్వేషన్ అమ్మ పని బీసీలకు అవకాశం కల్పించాలని కోరారు. బీసీలు రాజకీయంగా ఎదగాలని, వివిధ రాజకీయ పార్టీలలో ఉన్న బీసీ నాయకులందరూ, ఎమ్మెల్యేలు,ఎంపీలు, మంత్రులు ఏకమై బిసి రాజ్యాధికారం కోసం పోరాటం చేసి సాధించుకునేంతవరకు కృషి చేయాలన్నారు. ప్రతి బీసీ కులస్తులు తీన్మార్ మల్లన్న లాగా అలుపెరుగని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర వ్యవస్థాపక నాయకుడు దామర కొండ కొమురయ్య, ఉప్పు నరసయ్య, వంగల పరమేశ్వర్, ప్రభాకర్, రవి పాల్, కోమటి శేఖర్, పరమాత్మ, వడ్డేపల్లి మహేందర్, నాగలకాని వీరన్న, వలపదాసు రాము, గట్టు ఓదేలు, వాసన సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో అవకతవకలు జరిగాయని ఎంపీడీవో కు వినతి

శాయంపేట, జనవరి 31, మేజర్ న్యూస్ సూర్య : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ భరోసా, రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల పథకాల సర్వేలో శాయంపేట మండల కేంద్రంలో అర్హులైన నిరుపేద, ఇండ్లు లేని లబ్ధిదారులకు కాకుండా, ఉద్యోగస్తులకు, ధనికులకు అవకాశం కల్పించారని ఆరోపణలు వినిపిస్తున్న సందర్భంగా శుక్రవారం సర్వేలో జరిగిన అవకతవకలను గుర్తించి మళ్లీ సర్వే చేయించాలని స్థానిక ఎంపీడీవో ఫణి చంద్రకు గ్రామస్తులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులు మాట్లాడుతూ ఇటీవల మండల కేంద్రంలో చేపట్టిన ప్రభుత్వం పథకాలలో ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేసినప్పుడు ఒక తౌకలు జరిగాయని, సర్వేయర్లు తమకు అనుకూలంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్న వాళ్ల భార్యలకు, తల్లులకు, ఆర్థికంగా ఉన్న వాళ్లను , విదేశాలలో ఉన్న వాళ్లను, ఇతర రాష్ట్రాలలో ఉన్న వాళ్లను అర్హులుగా చూపిస్తూ జనవరి 24న జరిగిన గ్రామసభలో వారి పేర్లను ప్రకటించారని ఆరోపించారు. సర్వేయర్లు సర్వే చేసి చూపిన జాబితాలో ఎక్కువగా అనర్హుల పేర్లే ఉన్నాయని, వాస్తవాలను గ్రహించి అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఆకాశం కల్పించాలని కోరారు. అలా కాకుండా గ్రామ సభలో ప్రకటించిన వారినే అర్హులుగా ప్రకటిస్తే నిజమైన పేదవారు అన్యాయానికి గురవుతారని అన్నారు. శాయంపేట గ్రామాన్ని మళ్లీ



పునర్ సర్వే చేసి నిజమైన పేదవారిని గుర్తించి లబ్ధిదారులుగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వలపదాసు రాము, బొల్లెపల్లి సదానందం, బాసని వెంకటపతి, దామోదర్, మార్త స్వప్న, మంత్రి రజిత, గాజుల సరోజన, అరికే సునీత, భోగి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే రేవూరి



నడికుడ జనవరి 31 మేజర్ న్యూస్: నడికూడ మండలం చౌటుపర్తి గ్రామంలో శ్రీ అభయ వీరాంజనేయ స్వామి విగ్రహ పునరుద్ధరణ కార్యక్రమం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గూడెం కృష్ణమూర్తి మరియు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సైతం మధ్యాహ్న భోజనంలో మాంసాహారం అందించాలి

## టీపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ప్రధాన కార్యదర్శి నరసింహరాజు





కేసముద్రం,జనవరి 31, మేజర్ న్యూస్ (సూర్య):ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో ప్రతిరోజు గుడ్డు ,రాగి జావా, అరటిపండు తో పాటు వారానికి ఒకసారి మాంసాహారం అందించాలని ,అలాగే ఒక్కొక్క విద్యార్థికి చెల్లిస్తున్న యూనిట్ ధర సైతం పెంచాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్, మండల ప్రధాన కార్యదర్శి నరసింహారాజు శుక్రవారం ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు పేద , బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారేనని, ఆర్థిక ఇబ్బందుల వల్ల పిల్లలకు సరైన పౌష్టికాహారాన్ని అందించ లేక పోతున్నారని, తత్ఫలితంగా పౌష్టికాహార లోపం ఏర్పడి శారీరక , మానసిక ఎదుగుదల సక్రమంగా జరగక విద్యార్థులు చదువులో వెనుక పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకుల పాఠశాలలకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ ప్రభుత్వ పాఠశాలలను విస్మరించ డం శోచనీయ మన్నారు. గురుకుల పాఠశాల విద్యార్థుల వలెనే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం లో వారానికి ఐదు రోజులు గుడ్డు,ఒకరోజు మాంసాహారం,ప్రతిరోజు ఉదయం రాగిజావ, సాయంత్రం అరటిపండు అందించాలని గుండు సురేందర్, నరసింహారాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మరిపెడ ఏడిఈగా అజయ్



మరిపెడ,జనవరి 31,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ ఏడిఈ గా అజయ్ శుక్రవారం మరిపెడ సబ్ డివిజన్ కార్యాలయం లో తొర్రుర్ డిఈ మధుసూదన్ నుండి బాధ్యతలు స్వీకరించారు .మరిపెడ సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ శాఖలో సాధారణ బదిలీలో భాగంగా ఏడిఈ లోక్ నాథ్ రెడ్డి నిజామాబాద్ సర్కిల్ కు బదిలీ అయ్యారు.మరిపెడ మండలంలోని ఎల్లంపేట ఏఈగా విధులు నిర్వహిస్తున్న అజయ్ ను మరిపెడ ఏడిఈ గా అదనపు బాధ్యతలో నియమించారు.మరిపెడ,చిన్నగూడూరు ఏఈలు పావని,నవ్య,సబ్ ఇంజనీర్‌లు మహముద్, రూబీనా,తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా గద్దర్ 77వ జయంతి



గూడూరు జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య ): మండల కేంద్రంలోని సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం రోజున గద్దర్ 77వ జయంతిని ఘనంగా నిర్వహించారు జరిగింది .ఈ కార్యక్రమానికి సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నంది రామయ్య హాజరై మాట్లాడుతూ గద్దర్ మెదక్ జిల్లాలో తూప్రాన్ గ్రామంలో లచ్చుమ్మ శేషయ్య లకు 1948లో దళిత కుటుంబంలో జన్మించాడు. విద్యాభ్యాసం నిజమాబాద్ జిల్లా మహబూబ్ నగర్లో, ఇంజనీరింగ్ విద్య హైదరాబాదులో జరిగింది.1969లో తెలంగాణ ఉద్యమంలో గద్దర్ చురుగ్గా పాల్గొన్నారు అని భావ వ్యాప్తి కోసం ఆయన ఊరురా తిరిగి ప్రచారం చేశారని దీనికోసం ఆయన బుర్రకథను ఎంచుకున్నారని ఆయన ప్రదర్శన చూసిన దర్శకుడు బి నరసింగరావు భగత్ సింగ్ జయంతి రోజున ఒక ప్రదర్శన ఏర్పాటు చేశారని ఆ తర్వాత ప్రతి ఆదివారం ఆయన తన ప్రదర్శనలు ఇచ్చేవారని 1971లో బి నరసింగరావు ప్రోత్సహంతో మొదటి పాట ఆపరరిక్ష రాశారని ఆయన మొదటి ఆల్బం పేరు గద్దర్ అది ఆయన పేరుగా స్థిరపడిందని కుటుంబ నియంత్రణ పారిశుద్ధ్యం వంటి అనేక సామాజిక విషయాల గురించి బుర్రకథలను తయారు చేశారని 1975 లో బ్యాంకు పరీక్ష రాసి కెనరా బ్యాంక్ ఉద్యోగిగా పనిచేశారు అని ఆయన అన్నారు అన్నారు అనంతరం మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్ మాట్లాడుతూ మాభూమి సినిమాలో సాయుధ పోరాట యోధుడు యాదగిరి పాత్రలో నటించి బండి వెనక బండి గట్టీ అనే పాటను ఆయనే ఆడి పాడారని 1984లో బ్యాంకు ఉద్యోగానికి రాజీనామా చేశారు 1985లో కారం చెడు లో దళితుల హత్యలకు వ్యతిరేకంగా పోరాడారని జననాట్యమండలిలో చేరాడు ఒగ్గు కథ బుర్రకథ ఎల్లమ్మ కథల ద్వారా గ్రామీణ ప్రజల్లోకి వెళ్లాడని మహారాష్ట్ర మధ్యప్రదేశ్ ఒడిశా బీహార్ రాష్ట్రాలలో కూడా ప్రదర్శనలు ఇచ్చి 1990 ఫిబ్రవరి 18న జననాట్యమండలి ఆధ్వర్యంలో గద్దర్ హైదరాబాదులోని నిజాం కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహించిన భారీ బహిరంగ సభకు రెండు లక్షల మంది ప్రజలు హాజరయ్యారని ఆయనకు నంది అవార్డులు సైతం తిరస్కరించడం జరిగిందని ఆయన 2023 ఆగస్టు 6న ఆయన పరమపదించారని ఆన అన్నారు, ఈ కార్యక్రమంలో సామాజిక అధ్యయన వేదిక జిల్లా కార్యదర్శి మోకాళ్ళ వెంకన్న, మండల అధ్యక్షులు చుంచ బాలయ్య, వెంకన్న, జనార్ధన్,బండి శీను తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ముందే బిసి రిజర్వేషన్ అమలు చేయాలి





వరంగల్ ప్రతినిధి జనవరి31 మేజర్ న్యూస్(సూర్య)కులజనగణన సంఖ్య ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర బిసి హక్కుల సాధన సమితి నాయకులు అన్నారు.బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సమావేశమును టి వెంకట్రాములు అధ్యక్షుతన వరంగల్ ఐరన్ అండ్ మర్చంట్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన బిసి హక్కుల సాధన కోసం రాష్ట్ర కౌన్సిల్ లో ప్రవేశపెట్టిన తీర్మానాలను ఆమోదించినట్టుతెలియచేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42% స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఇవ్వడం కాకుండా,బిసి కులగణన ప్రకారం తేలిన సంఖ్యకు అనుగుణంగా మాత్రమే రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు.ఈ నెల ఏడవ తేదీన జరిగే శాసన సభ లో కుల గణన చేపట్టాలని అందుకు పార్లమెంట్ లో బిల్లు ఆమోదించి రాష్ట్రపతి ఉత్తర్వులను ఇవ్వాలని కోరారు.అసెంబ్లీలో తీర్మానం చేయడం ద్వారా బీసీల ఎడల కాంగ్రెస్ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. రాహుల్ గాంధీ రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేసి కుల జనాభా ప్రకారం ఎవరి వాటా వారికి ఇవ్వాలని చెపుతున్నదానికి, రేవంత్ రెడ్డి ప్రభుత్వం కులగణన చేపట్టాలని అన్నారు.బీసీలకు మంత్రిత్వ శాఖను వెంటనే ఏర్పాటు చేయాలి.ఉచిత విద్యా, వైద్యం కార్పొరేట్ స్థాయిని మించి అందివ్వాలి.కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు వడ్డీలేని ఋణాలు,ఉన్నత చదువులకు సబ్సిడీ తో కూడిన ఋణాలు ఇవ్వాలి అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపి ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయాలి, ప్రభుత్వ , ప్రయివేటు రంగాల్లో బీసీ కుల గణన ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలి,అనీ తీర్మానాలను ఆమోదించారు. క్షేత్ర స్థాయిలో బీసీ హక్కుల సాధన సమితి బీసీల దగ్గరకు వెళ్ళి చైతన్యం చేస్తుందంటున్నారు. కేంద్ర ప్రభుత్వం కుల గణన కోసం కేంద్ర ప్రభుత్వం మీదా ఒత్తిడి పెంచడానికి ఛలో రాజ్ భవన్ కార్యక్రమం చేపట్టాలనీ ఈ కౌన్సిల్ లో తీర్మానాలు చేయడం జరిగిందన్నారు.మనువాద అగ్రవర్ణ వ్యవస్థకే ప్రతినిధిగా బీజేపీనీ భావించవలసి వస్తుందన్నారు.బీసీలను గందరగోళం చేస్తున్న నిజాయితీ కలిగి సంఘాలతో వ్యక్తులతో ముందుకు వెళుతుందని అన్నారు.ఈ కౌన్సిల్ సమావేశంలో తాటి వెంకటేశ్వర్లు ఖమ్మం,వనం సత్యనారాయణ మంచిర్యాల,ఎస్ వెంకటయ్య మేడ్చల్, వలబోజు వెంకన్న, ఓర్సు రాజు,చీకటి ప్రకాష్,బొట్ల శ్రీనివాస్ మేకల రవి ,పనాస ప్రసాద్ సిపిఐ కార్యదర్శి, సహాయ కార్యదర్శులు సౌహార్ధ ప్రతినిధులుగా పాల్గొన్నారు.

# మాతా శిశు మరణాలు తగ్గించాలి





## జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ బి సాంబశివరావు

వరంగల్ ప్రతినిధి జనవరి31 మేజర్ న్యూస్ (సూర్య)జిల్లాలో జరుగుతున్న మాతా శిశు మరణాలను తగ్గించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు సూచించారు.జిల్లా కార్యాలయ సమావేశ మందిరం లో శుక్రవారం అర్మాన్ స్వచ్ఛంద సంస్థ, జాతీయ ఆరోగ్య మిషన్ సంయుక్తంగా నిర్వహించిన శిక్షణా కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడినారు.డాక్టర్లు సంతోషిని,స్రవంతి అర్మాన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినారు.గర్భిణీ గా గుర్తించినప్పటి నుండి ప్రసవం అయ్యేవరకు ప్రతీ రోజు పర్యవేక్షణ చేస్తూ, వారికీ అన్ని రకాల వైద్య పరీక్షలను నిర్వహించాలిని తెలియజేసారు.అధిక రక్తపోటు,మధుమేహం,క్షయ వ్యాధి,రక్త హీనత, అధిక బరువు,మెంటల్ హెల్త్,ప్రమాద కరమైన సూచనలు ఉన్నప్పుడు, వారి ఆరోగ్యం, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి,ఎటువంటి చికిత్స అందించాలి, ఎవరి వద్దకు రిఫర్ చెయ్యాలి అనే అంశాల గురించి విపులంగా వివరించారు.ఈ కార్యక్రమం లో అర్మాన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, డాక్టర్ అర్చన, మాతా శిశు సంరక్షణ అధికారి,మనోజ,నాగరాజు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు



భీమదేవరపల్లి, జనవరి 31(మేజర్ న్యూస్ సూర్య):ఆటో కల్వర్టుకు ఢీ కొట్టిన ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం శివారులోని గోదాం సమీపంలో శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఎర్రబెల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ నాగవెల్లి కుమార్ మెడకు తీవ్ర గాయం కావడంతో 108 అంబులెన్స్ లో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. డ్రైవర్ ఒక్కడే ముల్కనూర్ నుంచి కొత్తకొండ వైపు వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నిరంతర విద్యుత్ కు సమ్మర్ యాక్షన్ ప్లాన్

**- విద్యుత్ ఎస్ఈ నరేష్**

**- ట్రాన్స్‌ఫార్మర్ పరిశీలన**





మరిపెడ,జనవరి 31,మేజర్ న్యూస్(సూర్య):రానున్న వేసవిలో మెరుగైన నాణ్యమైన విద్యుత్ అందించెందుకు నిరంతర విద్యుత్ సరఫరా కు సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను సిద్ధం చేసి నట్లు ఎన్పీడీసీఎల్ మహబూబాబాద్ ఎస్ఈ నరేష్ అన్నారు.శుక్ర వారం మరిపెడ పట్టణ కేంద్రంలోని బోడా అమృతండా శివారులో సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఏర్పాటు చేసిన 100 కెవి ట్రాన్స్ఫార్మర్ ను ఎస్ ఈ నరేష్ పరిశీలించారు.అనంతరం తొర్రూర్ డివిజనల్ అధికారి మధుసూదన్ తో కలిసి సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యుత్ సరఫరా లో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా మందస్తు ప్లాన్ చేసుకుంటున్నట్లు తెలిపారు. మరిపెడ లో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య ఎక్కడెక్కడ ఉన్నదో గుర్తించామని సమ్మర్ యాక్షన్ లో భాగంగా ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.టౌన్ లో ఒకటి 160కెవిఏ,నాలుగు 100 కెవిఏ లు,మరిపెడ రూరల్ లో ఇరవై ఆరు 25కేవీఏ లైటింగ్ డిటిఆర్ లను సమ్మర్ ప్లాన్ లో ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాల్లో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య లేకుండా పరిష్కరించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశం లో మరిపెడ సబ్ డివిజన్ ఏడిఈ బి.అజయ్,ఏఈ లు పావని,నవ్య తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో అవకతవకలు జరిగాయని ఎంపీడీవో కు వినతి



ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో అవకతవకలు జరిగాయని ఎంపీడీవో కు వినతి

శాయంపేట, జనవరి 31, మేజర్ న్యూస్ సూర్య : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ భరోసా, రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల పథకాల సర్వేలో శాయంపేట మండల కేంద్రంలో అర్హులైన నిరుపేద, ఇండ్లు లేని లబ్ధిదారులకు కాకుండా, ఉద్యోగస్తులకు, ధనికులకు అవకాశం కల్పించారని ఆరోపణలు వినిపిస్తున్న సందర్భంగా శుక్రవారం సర్వేలో జరిగిన అవకతవకలను గుర్తించి మళ్లీ సర్వే చేయించాలని స్థానిక ఎంపీడీవో ఫణి చంద్రకు గ్రామస్తులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులు మాట్లాడుతూ ఇటీవల మండల కేంద్రంలో చేపట్టిన ప్రభుత్వం పథకాలలో ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేసినప్పుడు ఒక తౌకలు జరిగాయని, సర్వేయర్లు తమకు అనుకూలంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్న వాళ్ల భార్యలకు, తల్లులకు, ఆర్థికంగా ఉన్న వాళ్లను , విదేశాలలో ఉన్న వాళ్లను, ఇతర రాష్ట్రాలలో ఉన్న వాళ్లను అర్హులుగా చూపిస్తూ జనవరి 24న జరిగిన గ్రామసభలో వారి పేర్లను ప్రకటించారని ఆరోపించారు. సర్వేయర్లు సర్వే చేసి చూపిన జాబితాలో ఎక్కువగా అనర్హుల పేర్లే ఉన్నాయని, వాస్తవాలను గ్రహించి అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఆకాశం కల్పించాలని కోరారు. అలా కాకుండా గ్రామ సభలో ప్రకటించిన వారినే అర్హులుగా ప్రకటిస్తే నిజమైన పేదవారు అన్యాయానికి గురవుతారని అన్నారు. శాయంపేట గ్రామాన్ని మళ్లీ పునర్ సర్వే చేసి నిజమైన పేదవారిని గుర్తించి లబ్ధిదారులుగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వలపదాసు రాము, బొల్లెపల్లి సదానందం, బాసని వెంకటపతి, దామోదర్, మార్త స్వప్న, మంత్రి రజిత, గాజుల సరోజన, అరికె సునీత, భోగి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ ప్లాంట్ ఏర్పాటు కు దరఖాస్తులకు ఆహ్వానం



**- బంజరు,వ్యవసాయానికి అనుకూలంగా లేని భూముల్లో ఏర్పాటు**

**-సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ నరేష్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 31,మేజర్ న్యూస్ (సూర్య ): రైతులు ఆర్థికంగా పరిపుష్టం కావడానికి తమ బంజరు భూములు వ్యవసాయానికి అనుకూలంగా లేని భూముల్లో సౌర శక్తిని ఉత్పత్తి చేసి ఆదాయాన్ని పొందవచ్చని మహబూబాబాద్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ నరేష్ స్పష్టం చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు టిజి రెడ్కో రైతులు, అర్హతగల లబ్దిదారుల నుండి సోలార్ ప్లాంట్ పెట్టుకోవడానికి వాళ్ళ పేర్లు పొందుపరచడానికి ఆసక్తి వ్యక్తికరణ ( ఎక్స్ప్రెషన్ అఫ్ ఇంటరెస్ట్ కాల్ ) పిలుస్తున్నామని చెప్పారు. 4000 ఎం డబ్ల్యూ సోలార్ ప్లాంట్లు రైతుల బంజరు భూములు ,వ్యవసాయానికి అనుకూలంగా లేని భూముల్లో ఏర్పాటు చేసుకోవచ్చున్నారు.సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవడానికి ఈ క్రింద జాబితా పొందుపరచబ డిందన్నారు.రైతులు, వ్యవసాయ ఉత్పత్తి సంఘాలు, రైతు సమూహాలు, నీటి వినియోగదారుల సంఘాలు,సహకార సంఘాలు,స్వయం సహాయక బృందాలు,పంచాయితీలు , గ్రామా సంస్థలు,మండల సమాఖ్యలు,డెవలపర్స్ (రైతుల భూమి లీజు ఒప్పందం ద్వారా),33/11 కెవి సబ్ స్టేషన్ కి దగ్గర భూములు ఉండటం వలన తరలించే లైన్ ఖర్చులు తక్కువ అవుతాయని అన్నారు.500 కే డబ్ల్యూ నుండి 2 ఎం డబ్ల్యూ వరకు ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవచ్చని,ఒక మెగావాట్ సౌర విద్యుత్ ప్లాంటు ఏర్పాటు చేసుకోవడా నికి 3.5 నుండి 4 ఎకరాల భూమి అవసరం ఉంటుంది అని తెలిపారు. టీజీ ఎన్పీడీసీఎల్ తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (టి.జి.ఇ.ఆర్.సి) నిర్ణయించిన టారిఫ్ ప్రకారం ఉత్పత్తి చేయబడిన విద్యుత్తును కొనుగోలు చేస్తుందని అన్నారు.బంజరు భూములు,వ్యవసాయానికి అనుకూలంగా లేని భూములను ఆదాయ వనరులుగా మార్చుకొని,25 సంవత్సరముల పాటు రైతులు నిలకడైన ఆదాయము పొందుతారని తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవలని తమ బంజరు భూములు,వ్యవసాయానికి అనుకూలంగా లేని భూముల ద్వారా స్థిరమైన ఆదాయ వనరులుగా మార్చుకొని ఆర్థికంగా పరిపుష్టం కావడానికి ఈ సదవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని పిలుపు నిచ్చారు.మరిన్ని వివరాల కోసం మరియు దరఖాస్తు నమోదు చేసుకోవడానికి www.tgredco.telangana.gov.in% వెబ్ సైట్ లో లాగిన్ కావాలని కోరారు.దరఖాస్తు చేసుకోవడానికి 22 ఫిబ్రవరి 2025 చివరి తేదీ అని తెలిపారు.టిజిరెడ్కో డిజియం: 6304903933, జియం 9000550974 నంబర్లలో సంప్రదించి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని కోరారు.

# కృషి గాయత్రిలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




కేసముద్రం,జనవరి 31, మేజర్ న్యూస్ (సూర్య): కృషి గాయత్రి విద్యాలయంలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠములు బోధించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ మోడెం రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో నిగూఢంగా ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదప డతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గా మోక్షిత్, హెచ్ఎంగా సిద్దు, ఇంచార్జీ హెచ్ఎం గా చరణ్, ప్రిన్సిపాల్ గా హర్షవర్ధన్, ఉపాధ్యా యులుగా మణి తేజ, ప్రకాష్,రామ్ చరణ్, గోపీ కృష్ణ, రిషి విష్ణు, వర్షిత్, యశ్వంత్, అరవింద్, అంజి, చరణ్, షణ్ముఖ ప్రియ, పీఈటీ రాజేష్, మేఘన, సాయి దీపిక, శృతి హాసన్, సంగీత, సాన్విక, అవాసిక, అటెండర్లు గా వినయ్, రాహుల్, పి.ఎ గా శివ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ హెచ్ఎం మోడెం శోభా రాణి, స్కూల్ ఇంచార్జి జున్ను రాకేష్ సరస్వతి,స్రవంతి,స్పందన,శ్రీదేవి,కవిత పాల్గొన్నారు.

# మహిళను హత్య చేసి పాతి పెట్టిన కేసు చేధించిన పోలీసులు




### మహిళను హత్య చేసి పాతి పెట్టిన కేసు చేధించిన పోలీసులు

### -5 గురు నిందితులు ఆరెస్ట్

### -పోలీసులను అభినందించిన ఎస్పీ

మహబూబాబాద్ సూర్య జిల్లా ప్రతినిధి, జనవరి 31,మేజర్ న్యూస్ (సూర్య ): మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని సిగ్నల్ కాలనీ లో మహిళను చంపి, ఇంటి ముందు పాతి పెట్టిన కేసును మహబూబాబాద్ టౌన్ పోలీసులు చేధించి .5 గురు నిందుతుల అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ సుధీర్ రామనాద్ కేకన్ తెలిపారు.శుక్రవారం మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జనవరి 16 వ తేదీన మహబూబాబాద్ పట్టణంలోని సిగ్నల్ కాలనీ లో భూపతి అంజయ్య 'ఇంట్లో ఒక మహిళను పాతిపెట్టబడి ఉండగా, అట్టి విషయంలో మహబూబాబాద్ టౌన్ పోలీస్ వారు సస్పెషస్ డెత్ కింద కేసు నమోదు చేశారు.కేసును మహబూబాబాద్ టౌన్ పోలీస్ వారు సవాలుగా తీసుకొని, చేదించి, 5గురు నిందితులను అరెస్ట్ చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ మండలం, మొండికట్ట గ్రామంకు చెందిన కాటి రాములు లక్ష్మిలకు ఒక పాప, బాబు ఉన్నారు.12 సంవత్సరాల క్రితం బతుకుదేరువు కోసం వారు మహబూబాబాద్ కు వచ్చి సిగ్నల్ కాలనీలో ఒక రూమ్ కిరాయి తీసుకొని ఉంటున్నారు. వారి కొడుకు కాటి గోపి సుతారి పని కోసం ఏలూరు వెళ్ళగా అక్కడ నాగమణి అను ఆమె పరిచయం అయింది. ఆమెకు ఇదివరకే పెండ్లి అయి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అప్పటికే ఆమె భర్త చనిపోయి ఉండగా ఆమెను మచ్చిక చేసుకొని, పెండ్లి చేసుకొని నాగమణిని ఆమె ఇద్దరు పిల్లల్ని మహబూబాబాద్ కు తీసుకొని వచ్చాడు.కాటి గోపి నాగమణిని పెండ్లి చేసుకోవడం, కాటి రాములు అతని భార్య లక్ష్మి అల్లుడు, కూతురు అయిన హెచ్చు మహేందర్, దుర్గ లకు ఇష్టం లేదు, దాంతో గోపి గుండ్ల కుంట కాలనీ లో ఒక రూమ్ కిరాయికి తీసుకొని కూలి పనులు చేసుకునేవారు. కొద్దిరోజులకు గోపి తన భార్యను తన తల్లిదండ్రుల వద్దకు వెళ్దాం అంటే అందుకు ఆమె నిరాకరించడంతో అప్పటి నుండి గోపి తాగి వచ్చి నాగమణిని ఆమె ఇద్దరు కొడుకుల్ని కొట్టేవాడు. ఈ క్రమంలో నాగమణి ఇద్దరు కొడుకులు సంవత్సరంన్నర క్రితం ఇంట్లో నుండి పారిపోయి, ఆంధ్ర ప్రదేశ్ లోని మంగళగిరిలో వాళ్ళ అమ్మమ్మ దగ్గర ఉంటున్నారు. అయినా కూడా నాగమణి గోపి వాళ్ళ తల్లిదండ్రుల దగ్గరకు వెళ్ళడానికి నిరాకరించడంతో తరుచూ ఆమెను కొట్టేవాడు. అదే క్రమంలో జనవరి నెల మొదటి వారంలో కూడా కాటి గోపి తన భార్య నాగమణి తో గొడవ పడి చేతులు, కర్రలతో హెచ్ పి గ్యాస్ ఆఫీస్ వద్ద బాగా కొట్టగా, ఆమెకు బలమైన దెబ్బలు తగలడంతో ఆమెను గత నెల 7 వ తేదీన కాటి గోపి సిగ్నల్ కాలనీ లోని అతని తల్లిదండ్రులు, చెల్లె, బావలు కిరాయికి ఉంటున్న ఇంటికి తీసుకెళ్ళి, అదే రోజు ఆమె తలను ఇంట్లో బండల మీద గుద్ది హత మార్చాడు. ఆమెను హత్య చేసిన విషయం ఎవరికీ తెలియకూడదని అదే రోజు రాత్రి నాగమణి మృతదేహం ను వాళ్ళు కిరాయికి ఉంటున్న ఇంటి ముందు కాటి గోపి అతని తల్లిదండ్రులైన కాటి రాములు, కాటి లక్ష్మి మరియు అతని చెల్లె బావ అయిన హెచ్చు మహేందర్, దుర్గ మరియు తన మేన మామ బత్తుల వెంకటేశ్వర్లు సహాయంతో బొంద తీసి దాంట్లో బొందపెట్టారు.మళ్ళీ వారం రోజులకు నాగమణి మృతదేహంను బయటకు తీసి ఎక్కడైనా పాతి పెడదామని బొంద తీయగా వాసన వస్తుండడంతో నాగమణి మృతదేహం అదే బొందలో పాతిపెట్టి బయటకు వాసన రాకుండా దానిపైన రోజు అలుకు చల్లేవారు. ఈ క్రమంలో కాలనీ వాసులకు వాళ్ళ ఇంట్లో అందరూ ఉండి, నాగమణి కనిపించక పోవడంతో ఆమె ఆచూకి అడగడంతో వారు అందరూ సంక్రాంతి పండుగ రోజు ఇల్లు విడిచిపెట్టి పారిపోయారు. మహబూబాబాద్ డి ఎస్పీ,సి ఐ లు శుక్రవారం నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

మహబూబాబాద్ జిల్లా లోని సిగ్నల్ కాలనీ కి చెందిన కాటి గోపి,కాటి రాములు,కాటి లక్ష్మి, హెచ్చు మహేందర్, హెచ్చు దుర్గ అనే నిందితులను అరెస్ట్ చేశామని,ఎలూర్ జిల్లా మైలవరం మండలంచంద్రాల గ్రామానికి చెందిన బత్తుల వెంకటేశ్వర్లు పరారి లో ఉన్నట్లు తెలిపారు.నిందితుల వద్ద నుండి గడ్డపార,ఒక పార 3-సెల్ ఫోన్ల ను స్వాదీనం చేసుకున్నమ్మన్నారు.ఈ కేసులలో నిందితులను అరెస్ట్ చేసిన మహబూబాబాద్ డి ఎస్పీ తిరుపతి రావు, అవును సీఐ దేవేందర్, ఎస్సై శివ, పీసీలు ఎం.రుద్రయ్య , కే . సుధీర్ లను ఎస్పీ అభినందించారు.

## ఎక్స్ పోజర్ విసిట్ కు వెళ్లిన ఎంజెపి బాలుర పాఠశాల విద్యార్థులు



శాయంపేట, జనవరి 31, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల విద్యార్థులు ఎక్స్ పోజర్ విసిట్ కోసం శుక్రవారం రామప్ప, లక్నవరం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రేవతి జెండా ఊపి ప్రారంభించారు. మొదటగా రామప్ప చేరుకొని దేవాలయం లోని చారిత్రక కట్టడాల గురించి, వాటి ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం లక్నవరం చేరుకొని ప్రకృతి అందాలను ఆస్వాదించి విద్యార్థులలో ఆనందాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కీర్తి రెడ్డి



శాయంపేట, జనవరి 31, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పెద్దకోడెపాక గ్రామానికి చెందిన మంద మల్లయ్య ఇటీవల మరణించడంతో విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి మృతుడి కుటుంబాన్ని శుక్రవారం సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఆమె వెంట జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశిదర్ రెడ్డి, నాయకులు మంద సురేష్, ఎర్ర రాకేష్ రెడ్డి, శంకర్ తదితరులు ఉన్నారు.

# రంగశాయిపేట సిపిఎం శాఖ కార్యదర్శిగా ఉసిల కుమార్



వరంగల్ ప్రతినిధి జనవరి31 మేజర్ న్యూస్ (సూర్య) రంగశాయిపేట లో సిపిఎం పార్టీ నూతన శాఖ కమిటీ కార్యదర్శి ఎన్నిక నిర్వహించడం జరిగింది.శుక్రవారం రంగసాయిపేట శాఖ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నలిగంటి రత్నమాల అధ్వర్యంలో రంగశాయిపేట శాఖ కార్యదర్శిగా ఉసిల్ల కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం పలువురు నాయకులతో కలిసి నలిగంటి రత్నమాల సమక్షంలో 13 మంది సభ్యులతో కూడిన నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో నలిగంటి అనిల్ బన్న కృష్ణ జన్ను సంజీవ రావు కిరణ్ ఆరోగ్యం గణేష్ రవీందర్ రాజు సుమలత బాబు రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్



కురవి జనవరి 31,మేజర్ న్యూస్ (సూర్య):కురవి మండల కేంద్రం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.ఉత్తమ ప్రతిభ కనబర్చిన ముగ్గురు విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు పాఠశాల హెచ్ ఎం వాహిద్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులు బి .కళ్యాణి జెడ్ పి ఎ స్ మోదుగుల గూడెం , డి. శివ .జెడ్ పి ఎ స్ రాజోలు , ఎన్ .జశ్వంత్ .జెడ్ పి ఎ స్ ఎస్ నేరడ లను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమం లో ఫిజికల్ సైన్స్ కన్వీనర్ ఎం శ్రీధర్, ఉపాధ్యాయులు బి వి ప్రసాద్, దామోదర్, మాధవచారి, వీరన్న, మాదవి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మార్కెట్ చైర్మన్ ని పరామర్శించిన కురవి మండల పాత్రికేయ బృందం



కురవి జనవరి 31,మేజర్ న్యూస్ (సూర్య ):మహబూబాబాద్ జిల్లా మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బజ్జూరి ఉమాపిచ్చిరెడ్డి ఇటీవల మోకాలి శస్త్ర చికిత్స చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న మండల పాత్రికేయ బృందం శుక్రవారం అయ్యగారి పల్లిలో వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమం లో జిల్లా దాడుల నియంత్రణ కమిటీ కో కన్వీనర్ బేతమల్ల సహదేవ్, ఐజేయు జిల్లా బాధ్యులు అనుగోజు పూర్ణచందర్, మండల ఉపాధ్యక్షులు గండమాల రోశయ్య, మండల కోశాధికారి ఆమెడ నాగరాజు,చల్ల వేణు, జాతీయ వికలాంగుల హక్కుల సంఘము నాయకులు సయ్యద్ ఖాజా,పెద్దబోయిన శ్రీశైలం యాదవ్.,కొప్పుల శ్రీనివాస్, కమటం నాగేశ్వరరావు,పొన్నబోయిన వెంకన్న,ఎస్. కె ఖాజా,తదితరులు పాల్గొన్నారు.

## ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లోగెలుపొందిన మునిగలవీడు విద్యార్థి



నెల్లికుదురుజనవరి 31 మేజర్ న్యూస్(సూర్య) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోశుక్రవారం మండల విద్యాశాఖ అధికారిరాందాసు ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్టు ఆన్లైన్ మోడ్లో జరిగిన పోటీలలో మండలంలోని మునిగలవీడు గ్రామానికి చెందినవిద్యార్థి విష్ణునాయక్ ప్రథమ స్థానంలో గెలిచి బహుమతిని కైవసం చేసుకున్నారు.అనంతరం ఎంఈఓ మాట్లాడుతూవిద్యార్థుల ప్రతిభకు టాలెంట్ టెస్ట్ లు దోహదపడతాయని అన్నారు.పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థినిఅభినందించారు.

## బాధితుడికి సెల్ ఫోన్ అందజేత



మహబూబాబాద్ సూర్య జిల్లా ప్రతినిధి, జనవరి 31,మేజర్ న్యూస్ (సూర్య ):ఫోన్ పోగొట్టుకున్న బాధితుడికి శుక్రవారం మహబూబాబాద్ రూరల్ ఎస్సై వి.దీపిక రెడ్డి తిరిగి అందజేశారు.మహబూబాబాద్ మండలం చెందిన లాలు తన ఫోన్ పోయిందని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఆపరేటర్ ఉమెన్ పీసీ ఉమా ట్రెస్ ఫోన్ అందించినట్లు ఎస్సై దీపిక రెడ్డి తెలిపారు.పోయిన ఫోన్ తిరిగి దొరకడం తో బాధితుడు సంతోషం వ్యక్తం చేసి పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రేవూరి



నడికూడ జనవరి 31 మేజర్ న్యూస్: నడి కూడ మండలం కౌకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముఖ్యర శ్రీనివాస్ విమల దంపతుల కూతురు కీర్తన అఖిల్ వివాహ మహోత్సవ వేడుకలు పరకాల పట్టణ కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది ఈ వివాహ మహోత్సవానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి పరకాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి కౌకొండ గ్రామ కమిటీ అధ్యక్షులు మేకల చిరంజీవి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల కోసమే కాంగ్రెస్ ఆరు పథకాలు



### అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి

### బిజెపి మండల అధ్యక్షులు రామకృష్ణ

శాయంపేట, జనవరి 31, మేజర్ న్యూస్ సూర్య : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పథకాల పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నారని, అట్టి పథకాలు డొల్ల పథకాలే అని బిజెపి మండలం పార్టీ అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని తహరాపూర్ గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన గ్యారెంటీ పథకాలలో ఈ ఒక్క పథకం సరిగా అమలు కావడం లేదని, జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా వంటి నాలుగు పథకాలను స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న ఎన్నికల డ్రామాఅని, రాష్ట్ర ప్రభుత్వానికి చేయాలని ఉద్దేశం ఉంటే భూపాలపల్లి నియోజకవర్గం లో ఉన్న అన్ని గ్రామాలలో పథకాలను అమలు చేసి చూపెట్టాలని డిమాండ్ చేశారు. అలా చేసినప్పుడు ప్రజలు నమ్ముతారని, మండలానికి ఒక రెవెన్యూ గ్రామాన్ని ఓపిక చేసుకుని ప్రజలు భ్రమపడేలా చేస్తున్నారు తప్ప పేద ప్రజలకు న్యాయం చేయాలని చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎలాంటి కొరివిలు పెట్టకుండా ప్రతి పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. రైతు ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి రూ,, 12000 ఇస్తామని చెప్పి ఎన్ఆర్ఈజీఎస్ లో ఉపాధి పని దినాలలో 2023 - 24 సంవత్సర కాలంలో 20 రోజులు పని చేసిన వారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని, ఆరోగ్యం బాగాలేక, పనుల నిమిత్తం బయటకు వెళ్లిన వారు కట్ ఆఫ్ డేట్లో పనిచేయకపోయిన వారిని అర్హులుగా గుర్తించడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల సమయంలో భూమి ఉన్న ప్రతి రైతుకు ఎకరాకు 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పి అధికారం చేపట్టినాక మాట మార్చి సంవత్సరానికి 12,000 ఇస్తామని చెప్పారన్నారు. సంవత్సరానికి రెండు పర్యాయాలు పడాల్సిన డబ్బులు ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్నారని, రైతు రుణమాఫీ ఇప్పటివరకు చాలామంది రైతులకు అమలు కాలేదని, రైతు రుణమాఫీ కాకపోవడం ప్రైవేటు వ్యక్తులకు వద్ద చేసిన అప్పులకు మిత్తిలు కట్టలేక పురుగుల మందులు తాగి రైతులు చనిపోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి అని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో 420 స్కీములని జాతీయ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే చదివి వినిపించారని, ఏ ఒక్క పథకం కూడా ఇప్పటివరకు సరిగా అమలు కాలేదని విమర్శించారు. పథకాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని, ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్ళు తెరిచి ప్రజా పాలన దిశగా పాలన సాగించాలని, ఇచ్చిన హామీలను పేద ప్రజలకు, అర్హులకు అందేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, కుక్కల మహేష్, తిరుపతి, బండి ప్రవీణ్, మిమ్మల్ని రాజ్ కుమార్, కుక్కల రమేష్, రేణికుంట్ల చిరంజీవి, రాస తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గద్దర్ జయంతి వేడుకలు



భీమదేవరపల్లి, జనవరి 31(మేజర్ న్యూస్ సూర్య):ప్రజా యుద్ధనౌక గద్దర్ 77వ జయంతి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరు అంబేద్కర్ కూడలిలో శుక్రవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ కు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా సంఘాల నేతలు మాట్లాడారు. సమాజంలో భూస్వాముల దోపిడి, అణచివేత, వెట్టిచాకిరి వ్యవస్థలపై పోరాడిన యోధుడు గద్దర్ అని కొనియాడారు. తన గళం తో నిత్యం ప్రజలను చైతన్య పరుస్తూ తన జీవితాన్ని సమాజానికి అంకితం చేసిన మహాయోధుడు గద్దర్ అని అన్నారు. గద్దర్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నేతలు కవ్వ లక్ష్మారెడ్డి, ద్యాగల సారయ్య, కొలుగూరి రాజు, మాట్ల వెంకటస్వామి, ఆదరి రవీందర్, ఎదులాపురం తిరుపతి, రేణిగుంట్ల బిక్షపతి, కండె సుధాకర్, మాడుగుల అశోక్, బొల్లంపల్లి రమేష్, మజ్జిగ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం జరిగిన 7 గంటల్లో 9లక్షలు రికవరీ చేసిన సీరోలు ఎస్సై సిహెచ్ నగేష్.




కురవి జనవరి 31,మేజర్ న్యూస్ (సూర్య ): దొంగతనం జరిగిన 7 గంటల్లో 9లక్షలు రికవరీ చేసిన సీరోలు ఎస్సై సిహెచ్ నగేష్ చేశారు. గురువారం కురవి మండలం మోద్గులగూడెం శివారు బేగావతు తండా లో కూతురు వివాహం కోసం దాచుకున్న 9లక్షలు అపహరణ కావడంతో విషయం తెలుసుకున్న సీరోలు ఎస్సై సిహెచ్ నగేష్ సంఘటన స్థలానికి చేరుకుని పరిసరాలు పరిశీలించి బేగావతు తండాలో అర్ధ రాత్రి పూట పలువురు అనుమానితులను ఎస్సై అదుపులోకి తీసుకుని విచారణ ప్రారంభిస్తుండగానే తెల్లవారుజామున భాదితుని ఇంటి వెనకాల రూ 9 లక్షలు కవర్ లో వేసి పోయారు.. దీంతో 7గంటల్లోపే చోరి కేసు చేదించిన ఎస్సై సిహెచ్ నగేష్ ను పలువురు అభినందిస్తున్నారు.

# సీహెచ్ సినీ ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ రవీంద్ర నాయక్





స్టేషన్ ఘనపూర్, జనవరి31,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని,ఉన్నత శ్రేణి ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ బీ.రవీందర్ నాయక్ శుక్రవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వైద్యుల హాజరు రిజిస్టర్ లను, ల్యాబ్ లోని రక్త నమూనాలు రిజిస్టర్‌లను పరిశీలించారు. అనంతరం వార్డులను తనిఖీ చేసి రోగులతో వైద్య సేవలు సరిగా అందుతున్నాయా లేవా రోగుల పట్ల వైద్యుల ప్రవర్తనను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడం కోసమే పిహెచ్ సి ని సీహెచ్ సి గా చేయడంతో పాటు 100 పడకల ఏరియా ఆసుపత్రి మంజూరు కావడంజరిగిందన్నారు.ఏరియా ఆసుపత్రిలో అన్ని విభాగాలకు సంబంధించిన పూర్తి సిబ్బంది, వైద్య పరికరాలు రోగులకు అందుబాటులో ఉంటాయ న్నారు.రోగుల పట్ల వైద్యులు నిర్లక్ష్యంగా వ్యహరించ వద్దని తెలిపారు.ఈ కార్యక్ర మంలో డిఎంహెచ్‌వో డాక్టర్, మల్లికార్జున రావు, డిప్యూటీ డిఎం హెచ్‌వోడాక్టర్‌సుధీర్,డిసిహెచ్ఎస్ వీరంజనేయులు,డాక్టర్ ప్రదీప్, డాక్టర్ అజయ్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘన సన్మానం



చిట్యాల, జనవరి31 మేజర్ న్యూస్: ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు అందుకున్న ఐలన్నకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం చిట్యాల ప్రెస్ క్లబ్ లో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుట్ల తిరుపతి మాట్లాడుతూ ప్రజల పక్షాన ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధాగా వ్యవహరించే జర్నలిస్టు ఐలన్న సమాజంలో జరుగుతున్న అన్యాయాలను వెలికితీస్తూ పేద ప్రజల పక్షాన నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ అనేక సమస్యలను వార్తల పరంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి ప్రజలకు సేవలు అందించి, పత్రికా రంగంలో ఎదిగి రాష్ట్ర అవార్డు ను అందుకోవటం అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. మున్ముందు జర్నలిస్ట్ ఐలన్న ఎన్నో అవార్డులను అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య, కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్, వికలాంగుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పిట్టల సాంబయ్య, టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్, టౌన్ యూత్ అధ్యక్షులు అల్లం రాజు, నాయకులు శీలపాక రాజేందర్, బుర్ర మల్లేష్, గోల్కొండ నాగరాజు, అందుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ స్థానాల ముసాయిదా విడుదల




భీమదేవరపల్లి, జనవరి 31(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలానికి చెందిన ఎంపీటీసీ స్థానాలకు ముసాయిదా విడుదల చేసినట్లు ఎంపీడీవో వీరేశం తెలిపారు. ఏ గ్రామాలను కలుపుతూ ఎంపీటీసీ స్థానాల ఏర్పాటు అంశంపై అభ్యంతరాలు తెలిపేందుకు శుక్రవారం షెడ్యూల్ ప్రవేశపెట్టారు. మండలంలో ఉన్న 25 గ్రామాలను కలుపుతూ 14 ఎంపీటీసీ స్థానాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ముసాయిదాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే మండల పరిషత్ కార్యాలయంలో ఇవ్వాలని కోరారు.